200165

4 పేజీలు 7 నయాపైసలు ANDHRA JANATHA

HYDERABAD REGD. NO. H. 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, గురువారం 17-12-1959

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 సంచిక 173

దాంపత్యంలో మరో ఎషియుక సహజీవనం

జమ్మూ, డిసెంబర్ 15

లడక్‌లోని ఒక గ్రామంలో భార్యా భర్తలు వేరు వేరు మతాలకు చెందినప్పటికీ ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్న ఉదంతాన్ని కాశ్మీర్ జనాభా లెక్కల కమిషనర్ నేడు వెల్లడించారు. ఒకరు ఇస్లామ్, మరొకరు బౌద్ధ మతానికి చెందిన దంపతులకు ఒకే పిల్లగాని, పిల్లవాడుకాని ఉంటే వారికి బౌద్ధమతంపేరు ఒకటి, ఇస్లాం మతం పేరు ఒకటి, పెట్టడం జరుగుతుంది. ఆ దంపతులకు ఇద్దరు పిల్లలుంటే ఒకరిని బౌద్ధ దేవాలయానికి, రెండవ వారిని మసీదుకు పంపుతారట.

24 సంవత్సరాల అనుభవము, వేలకొలది కేసులు బాగుచేసినాము

వరి బీజము (బుడ్డి)

ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగు చేయబడును

రే అండ్ కో (రిజిష్టర్డ్)

హెడ్ ఆఫీసు, గౌలిగూడ, నయాబస్ డిపో ఎదుట,

హైదరాబాద్

(Khan & Sons)

రెండు నెలలలో పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం



న్యూఢిల్లీలో ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనకు డిసెంబర్ 11 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం. పై చిత్రంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, ప్రధాని నెహ్రూ ప్రభృతులను చూడవచ్చు.

ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేయగలరని

ముఖ్యమంత్రి ప్రకటన

భద్రాచలం వద్ద గోదావరి పై వంతెన నిర్మాణానికి ప్రారంభోత్సవం

భద్రాచలం, డిసెంబర్ 16

గోదావరి నదిపై పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం మరో రెండు నెలలలో తప్పక ప్రారంభించబడుతుందని, ప్రధాని నెహ్రూ దానికి శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఈ ప్రాజెక్టుకు బొంబాయి ప్రభుత్వం ఆక్షేపణలు తెల్పటం మేకపిల్ల తోడేలు కథను జ్ఞాపకం చేస్తున్నదని ఆయన అన్నారు. (నవ్వులు). ఈ ప్రాజెక్టువల్ల బొంబాయి రాష్ట్రానికి ఏమాత్రం నష్టం ఉండదని రాష్ట్ర ప్రభుత్వం తెలియ పరచినట్టు ఆయన చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత కూడా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎప్పుడూ శ్రద్ధ వహిస్తూనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

భద్రాచలంలో గోదావరి నదిపై 57 లక్షల ఖర్చుతో నిర్మించబడుతున్న వంతెనకు ముఖ్యమంత్రి నేడిక్కడ శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈవంతెన 1957 శ్రీరామనవమిఉత్సవాల సందర్భంలో పడవల ప్రమాదంలో మృతినొందిన 203 మంది యాత్రికుల జ్ఞాపక చిహ్నమని ఆయన అన్నారు. ఇది భద్రాచలం వచ్చేయాత్రికులకే కాక, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు కూడా లాభదాయకంగా ఉంటుందని ఆయన అన్నారు.

ఈ వంతెనకు 57 లక్షలు ఖర్చుకాగలదని అంచనా వెయ్యబడింది. మూడు సంవత్సరాలక్రితం భద్రాచలం వద్దపడవ ప్రమాదం జరిగి 200 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా సుగమమైన రహదారిని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణాన్ని తలపెట్టింది.

ఈ వంతెన పొడవు 3934 అడుగులు ఉంటుంది. ఈ వంతెన రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తున్నది. కేంద్రం 20 లక్షల రూపాయలను సహాయక్రింద ఇవ్వడానికి అంగీకరించింది. ఈవంతెనకు 88 స్తంభాలుఉంటాయి. సముద్రమట్టానికి 197 అడుగుల ఎత్తులో వంతెన నిర్మాణం జరుగుతుంది 1962 నాటికి వంతెన పూర్తి అవుతుంది

ఈ వంతెన వల్ల భద్రాచలం ఏజన్సీ ప్రాంతానికి ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలతో సరాసరి రవాణా సంబంధాలు ఏర్పడతాయి తూర్పు గోదావరి జిల్లాలోని రంపచోడవరం తాలూకాతో భద్రాచలాన్ని కలిపే రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే భద్రాచలం ప్రాంతానికి కాకినాడ రేవుతో కూడా రవాణాసౌకర్యం ఏర్పడుతుంది

భద్రాచలం, వెంకటాపురం గ్రామాల మధ్య అన్ని ఋతువులలో పనికివచ్చే రోడ్డు ఒకటి త్వరలో నిర్మించబడుతుందని ఆయన అన్నారు. వచ్చే జనవరి 4వ తేదీ నాడు వశిష్టనదిపై వంతెనకు తాము శంకుస్థాపన చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.

అలయంలో నూతన గోపురానికి శంకుస్థాపన

25 వేల రూపాయల ఖర్చుతో భద్రాచలం శ్రీ రామాలయంలో నిర్మింపబడనున్న నూతన గోపురానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

దేవాలయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ముఖ్యమంత్రికి ఆలయంలోని వివిధ భాగాలను చూపి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని వివరించారు.

రాజ్యాంగ సవరణ బిల్లు

అసెంబ్లీ ధృవీకరణ

హైద్రాబాద్, డిసెంబర్ 16

పార్లమెంట్ ఆమోదించిన రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరిస్తూ ఆంధ్ర అసెంబ్లీ నేడొక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ముఖ్యమంత్రి పేరుతో ఉన్న ఈ తీర్మానాన్ని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సభలో ప్రతిపాదించారు.

షెడ్యూల్డు తరగతులు, జాతులకు చెందిన వారికి రిజర్వేషన్ పద్ధతిని, వివిధ శాసనసభలలో ఆంగ్లో ఇండియన్ల నామినేషన్ పద్ధతిని మరో 10 సంవత్సరాలు పొడిగించడానికి గాను రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్రం తలపెట్టిందని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరించారు.

గత పది సంవత్సరాలలోనూ ఈ వర్గానికి చెందిన ప్రజల అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రభుత్వాలు అమలు చేశాయనీ, ప్రథమ ప్రణాళికా కాలంలో ఈ పథకాలకు 28 కోట్లు ఖర్చు చెయ్యబడ్డాయనీ, ద్వితీయ ప్రణాళికా కాలంలో 80 కోట్లు ఖర్చు చెయ్యబడ్డాయనీ ఆయన వివరించి, ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించ వలసిందని సభకు విజ్ఞప్తి చేశారు.

చర్చలో పాల్గొన్న సభ్యులు ఈ తీర్మానాన్ని సమర్థించారు. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింప బడింది.

సిమెంటు లోపం వల్ల రూర్కేలాలో నష్టం

లోక్‌సభలో శ్రీ స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

తక్కువరకం సిమెంటును ఉపయోగించడం వల్ల రూర్కేలాలోని ఉక్కు రోలింగు మిల్లు సకాలంలో పని చెయ్యడం జరగలేదని లోక్ సభలో నేడు ఉక్కు, గనుల శాఖా మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్ వెల్లడించారు. ఈ మిల్లుకు కావలసిన సిమెంటును రూర్కేలా సమీపంలోనే ఉన్న ఒక కర్మాగారం సరఫరా చేసిందనీ, కాని సరుకు నాసిరకానికి చెందినదని అధికార్లు అభిప్రాయ పడినందు వల్ల, దానిని వాపసుచేసి డబ్బును రాబట్టుకొనడం జరిగిందనీ ఆయన అన్నారు.

జంట నగరాలలో 15 వేల మంది రోడ్డు కూలీల సమ్మె

న్యాయమైన కూలీ నిర్ణయించాలని కోరిక

హైద్రాబాద్, డిసెంబర్ 16

తమకు న్యాయమైన కూలి రేట్లను నిర్ణయించాలని కోరుతూ జంట నగరాలలోని రోడ్లు, భవనాల నిర్మాణంలో పని చేసే 15 వేల మంది కార్మికులు నేడు లాంఛనప్రాయంగా సమ్మె చేశారు.

కనీస వేతనాల సంఘం సమావేశాలు జరుపుతున్న నగరాభివృద్ధి మండలి కార్యాలయానికి అప్జల్‌గంజ్ నుంచి 10 వేల మంది కార్మికులు ఊరేగింపుగా వెళ్ళారు. కనీస వేతనాల సంఘం అధ్యక్షుడు శ్రీ బాలప్రసాద్ వారి కోర్కెలను సంఘం సానుభూతితో పరిశీలించి న్యాయం చేకూర్చగలదని హామీ నిచ్చారు.

ఆ తర్వాత ప్రజాసాగర్జీ కోఠిలో జరిగిన వీరి బహిరంగసభలో న్యాయమైన కూలి రేట్లను నిర్ణయించాలన్న తీర్మానం ఆమోదించబడింది.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ రాందేవ్ ఎన్నిక

హైద్రాబాద్, డిసెంబర్ 16

హైద్రాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ బి. రాందేవ్ ఈ రోజు సాయంకాలం ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రాంకోటిలోని మహిళా నవజీవన మండలిలో జరిగిన నగర కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నూతన అధ్యక్షుని ఎన్నుకొన్నది. తర్వాత సమావేశం నూతన కార్యవర్గాన్ని నియమించే అధికారం అధ్యక్షునికి ఇస్తూ తీర్మానించింది. శ్రీ రాందేవ్ పేరును శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త ప్రతిపాదించగా శ్రీ వాసుదేవ్ నాయక్, శ్రీ సి. రాములు బలపరచారు.

తర్వాత శ్రీ రాందేవ్‌ను అభినందిస్తూ పలువురు సభ్యులు ప్రసంగాలు

శ్రీ రాందేవ్

చేశారు. వదనీ విరమణ చేస్తున్న అధ్యక్షుడు శ్రీ నర్సింగ్ ప్రసాద్ తైస్వాలీ తమతో సహకరించినందుకు సభ్యులను అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు శ్రీ రాందేవ్ కూడా సభ్యులను అభినందించారు. నగరంలో ఇతర కార్యక్రమంతో పాటు సహకార సంఘాలు, లఘు పరిశ్రమలు నెలకొల్పటానికి కృషి చేస్తానని ఆయన ప్రకటించారు.

దక్షిణ ఆహార మండలం విభజన

శ్రీ పాటిల్ విముఖత: లోక్‌సభలో ఆహార పరిస్థితిపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

ఆంధ్రప్రదేశ్, మద్రాస్, కేరళ, మైసూర్ రాష్ట్రాలు సభ్యులుగా ఉన్న దక్షిణ ఆహార మండలాన్ని విభజించడానికి తాను అంగీకరించనని ఆహార శాఖ మంత్రి శ్రీ పాటిల్ నేడు లోక్‌సభలో ఆహార పరిస్థితిపై చర్చను ప్రారంభిస్తూ అన్నారు.

ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లను ఒకే మండలంగా ఏర్పాటు చెయ్యడానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయనీ, మధ్యప్రదేశ్, బొంబాయి రాష్ట్రాలను కూడా ఒక మండలంగా కూర్చడానికి తాను ప్రయత్నిస్తున్నాననీ ఆయన అన్నారు ప్రస్తుతం ఉన్న కంట్రోళ్ళ విధానం కూడా రద్దయితేకాని ఆహార పరిస్థితి బాగుపడదని ఆయన అన్నారు.

కొద్ది కాలంలో భారత దేశం స్వయం సమృద్ధంగా ఉండేటట్లు చెయ్యడం తన పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఇంత వరకు వ్యవసాయ ఉత్పత్తుల సమస్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వబడలేదనీ, తృతీయ ప్రణాళికలోనైనా సమస్యకు ప్రాధాన్యతను సాధించడానికి తాను అన్ని ప్రయత్నాలను చేయగలననీ ఆయన అన్నారు.

బంజరు భూములు

దేశంలో ఉన్న బంజరు భూములను సాగులోనికి తేదల్చుకున్న వారికి ఎవరికైనా ఉచితంగా ఇచ్చి వెయ్యాలని తాను భావిస్తున్నాననీ, ప్రస్తుతం అటువంటి బంజరు భూములు 50 లక్షల ఎకరాలున్నాయనీ ఆయన అన్నారు.

దేశంలో ఊట భూములు 10 లక్షల ఎకరాలు ఉండ వచ్చునీ, దీనిలో 37 లక్షలు పంజాబులోనే ఉన్నదనీ, అవసరమైన మురుగు పారుదల పథకాలను అమలు చేసి ఈభూములను సాగులోనికి తీసుకొని రావడానికి తన శాఖ పూర్తి ప్రయత్నం చేస్తుందనీ ఆయన అన్నారు

వచ్చే 50 సంవత్సరాల వరకు ఎరువుల ఉత్పత్తిపై పెట్టే పెట్టుబడికి మంచి ప్రతిఫలం ఉంటుందని ఆయన చెప్పారు.

అమెరికా, ఇంగ్లండ్‌లలో పలు రేడియో ఐసొటోపుల సహాయంతో దిగుబడిని మూడు, నాలుగు రెట్లు చేసే పద్ధతిని మనం కూడా అనుసరించవచ్చునీ, బొంబాయిలోని అణుశక్తి కర్మాగారం ఐసొటోపులను తయారు చేస్తున్నదనీ ఆయన అన్నారు.

ఆహార నిలవా సంఘాన్ని ఏర్పాటు చెయ్యడం ధరలను సక్రమంగా స్థిరీకరించడమే ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ చెయ్యడం వల్ల ధరలను అదుపు చెయ్యగలగడమే కాక, ప్రకృతి వైపరీత్యాలవల్ల కలిగే నష్టాన్ని భర్తీ చెయ్యడానికి కూడా వీలు కలుగుతుందని ఆయన అన్నారు.

ప్రత్యేక పాలస్తీనా రాజ్యస్థాపన

ఇరాక్ ప్రధాని విజ్ఞప్తి

బాగ్దాద్, డిసెంబర్ 15

పాలస్తీనా ప్రజలు పరిపాలనలో ఉండే విధంగా ప్రత్యేక పాలస్తీనా రాజ్యాన్ని స్థాపించాలని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాశిం నేడు కోరారు.

ఫారూక్ రాజుకాలంలో జోర్డాన్, ఈజిప్టు పాలస్తీనాపై దాడి జరిపాయనీ, ఇజ్రాయిల్ కూడా దాడి జరిపిందని ఈ మూడు దేశాలు పాలైనంత భూభాగాన్ని ఆక్రమించుకొన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికీ పాలస్తీనా భూభాగం కొంతభాగం అరబ్ రిపబ్లిక్ అధీనం క్రింద ఉన్నదని ఆయనఅన్నారు. ఇరాక్ పాలస్తీనా ప్రజలను బలపరచగలదని ఆయన హామీ ఇచ్చారు.

కమ్యూనిస్టు కూటమి లక్ష్యం మారలేదు

హెర్టర్ వివరణ

పారిస్, డిసెంబర్ 15

యూరప్ నుంచి అమెరికా బలాల నిష్క్రమణ, ఉత్తరఅట్లాంటిక్ కూటమి విచ్ఛిన్నత అనే రహస్యాలలో ప్రాథమికమైన మార్పు ఏదీ రాలేదనే అమెరికా అభిప్రాయపడుతున్నదని విదేశాంగ కార్యదర్శి క్రిస్టియన్ హెర్టర్ నేడిక్కడ అన్నారు. అందువల్ల పశ్చిమ రాజ్యాలు సమైక్యతను, రక్షణ పాటవాన్ని కాపాడుకొనవలసిన అవసరం ఎంతో ఉందని కూడా ఆయన అన్నారు.

అట్లాంటిక్ కూటమి మంత్రుల స్థాయి ప్రథమ సమావేశంలో మాట్లాడుతూ హెర్టర్ ఈ విధంగా అన్నారు.

పాశ్చాత్య కూటమి రాజ్యాలు ఒక నూతన యుగంలో ప్రవేశిస్తున్నాయనీ, దీనివల్ల అభద్రత అవకాశాలే కాక, కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయనీ హెర్టర్ అన్నట్లు ఒక ప్రతినిధి అన్నారు.

పాశ్చాత్య రాజ్యాలు ఎక్కువ మెలకువగా ప్రవర్తించాలనీ, విపరీతమైన నిరాశకు లోను కారాదనీ హెర్టర్ అన్నారట రాజకీయ సైనిక విషయాలకూ, ఇతర విషయాలకూ సంబంధించిన ఒక దశవర్ష ప్రణాళికను రూపొందించాలని కూడా హెర్టర్ అన్నారట యూరప్ నుంచి అమెరికా తన సైనికులను ఉపసంహరించుకొన గలదని ప్రకటించ బడిన వార్తలను ఆయన ఖండించారట

అదనపు ఖర్చు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

వర్తమాన సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అదనపు ఖర్చు క్రింద 14.65 కోట్ల రూపాయలు పొందటానికి అనుమతించే బిల్లును లోక్‌సభ ఆమోదించినది.

అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లు

కొన్ని నిబంధనలకు సలహా సంఘ సభ్యుల అధిక్షేపణ

హైద్రాబాద్, డిసెంబర్ 16

త్వరలో అసెంబ్లీలో ప్రతిపాదింప బడనున్న అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లులోని కొన్ని నిబంధనల పట్ల తమ అధిక్షేపణలను తెలియజేస్తూ అమ్మకం పన్ను సలహా సంఘ సభ్యులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

వారి ప్రకటన ఈ విధంగా ఉంది:

"1959 వ సంవత్సరం డిసెంబర్ 9 వ తేదీ గల 43 వ నంబరు బిల్లు ఆంధ్ర అసెంబ్లీలో ప్రతిపాదింప బడనున్నది. అమ్మకం పన్ను శాఖ అధికార్లకు వర్తకులు తమ వ్యాపార స్థానంలో ఉంచే నగదు నిల్వలను పరిశీలించే అధికారం కూడా ఉండాలని అమ్మకం పన్ను సలహాసంఘం సిఫార్సు చేసినట్లు ఈ బిల్లు ఉపోద్ఘాతంలో వివరించ బడింది."

"దీనికి సంబంధించిన సెక్షన్ కు మేము అత్యంతరాన్ని తెలియ చేశాము. ఇది ప్రధానమైన విషయం కనుక వర్తకులతో చర్చలు జరపాలని కూడా సూచించాము. ఎస్టిమేటు యథార్థతను న్యాయ స్థానం ప్రశ్నించ రాదని సూచించే 38, 38-ఎ సెక్షన్‌ల పట్ల కూడా మా అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా సమర్పించాము."

"ఈ బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించ కుండా నిలిపి వేయ వలసిందని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాము."

ఈ ప్రకటన చేసినవారిలో శ్రీయుతులు కొత్తూరు సీతయ్యగుప్త, మృత్యుంజయ, వాసుదేవనాయక్, వి. బాలయ్య, మహమ్మద్ సిద్దీకీ, దండు బాలనర్సయ్య, టి. బాలయ్యగార్లు ఉన్నారు.

అసెంబ్లీలో సప్లిమెంటరీ డిమాండ్లు

ఆర్థిక మంత్రిచే ప్రతిపాదన

హైద్రాబాద్, డిసెంబర్ 16

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి నేడు అసెంబ్లీలో సప్లిమెంటరీ బడ్జెట్ డిమాండ్లు ప్రవేశపెట్టారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరానికి మంజూరైన అదనపు ఖర్చుల అంచనా పద్దులను ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టారు

సప్లిమెంటరీ డిమాండులపై ఓటింగ్ 22వ తేదీన జరుగుతుందని, అప్రోప్రియేషన్ బిల్లు 28వ తేదీన ప్రవేశ పెట్టబడుతుందనీ స్పీకర్ కార్యక్రమాన్ని ప్రకటించారు.

కార్యక్రమానికి ఆటంకం కల్గించే సభ్యులపై చర్య

స్పీకర్‌కు ప్రధాని సలహాను పురస్కరించుకొని లోక్‌సభలో గలభా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించే సభ్యులపై చర్య తీసుకోవాలని సభా నాయకుడుగా ప్రధాని నెహ్రూ నేడు స్పీకర్‌కు సలహా ఇవ్వటాన్ని పురస్కరించుకొని లోక్ సభలో చిన్న గలభా జరిగినది.

స్పీకర్ ఆదేశాలను ఉల్లంఘించి, సభా గౌరవ మర్యాదలకు భంగకరంగా ప్రవర్తించిన సభ్యులపై చర్య గైకొనవాలని సభా నాయకుని హోదాలో ప్రధాని ఇలాటి సలహా ఇవ్వటం లోక్ సభలో కనీవినీ ఎరుగని విషయం

సభలో క్రమశిక్షణ నెలకొల్పటంలో తమకు సహాయ పడాలని కొంత కాలం క్రితం స్పీకర్ కోరినందున ఇలాటి సలహా ఇవ్వక తప్పటం లేదని ప్రధాని అన్నారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయాలని తమ హక్కును వినియోగించటానికి ప్రయత్నిస్తున్న సభ్యులను బహిష్కరించాలని ప్రధాని ఇలా సలహా ఇచ్చినందుకు నిరసన తెల్పుతున్నామని కమ్యూనిస్టు సభ్యులు ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యులు ఇలా నిరసన తెల్పటానికి కారణం సర్దూపాండే అనే కమ్యూనిస్టు సభ్యుడు స్పీకర్ త్రోసివేసినప్పటికీ వినక తమ వాయిదాతీర్మానాన్ని గురించి పదే పదే ప్రస్తావన తీసుకురావటంతో ప్రధాని పై సలహా ఇచ్చారు. ఒక సందర్భంలో స్పీకర్ ఆ సభ్యుడు సభ నుంచి నిష్క్రమించవచ్చునని కూడా అన్నారు. కాని వెళ్ళిపొమ్మని ఆదేశించలేదు.

సభలో క్రమశిక్షణ నెలకొల్పటంలో స్పీకర్‌కు సహాయపడే అధికారం సభా నాయకుడైన ప్రధానికి ఉన్నదని స్పీకర్ ప్రకటించిన మీదట సభలో తిరిగి ప్రశాంత వాతావరణం నెలకొన్నది భవిష్యత్తులో నిబంధనలు వినని సభ్యులపై శిక్షా చర్యలు గైకొంటానని స్పీకర్ హెచ్చరించారు.

ఈ గలభాకు ముందు చెరకు ఉత్పత్తి దాన్లి సమ్మను గురించి ప్రవేశపెట్టబడిన వాయిదా తీర్మానాన్ని త్రోసివేస్తూ స్పీకర్ గైకొన్న నిర్ణయాన్ని సవరించాలని శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్, శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ పలుసార్లు కోరారు. స్పీకర్ అంగీకరించ లేదు. అప్పుడు ఆ సభ్యులు ఇద్దరూ సభ నుంచి నిష్క్రమించారు.

తర్వాత స్పీకర్ మరో అంశాన్ని ఎత్తుకోగా శ్రీ సర్దూ పాండే ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు

ప్రభుత్వ సభ్యులు కొందరు సభకు కొన్ని పత్రాలు సమర్పిస్తూ ఉన్నప్పటికీ లెక్కచేయక శ్రీ సర్దూ పాండే తన ప్రసంగాన్ని కొనసాగించగా ప్రధాని లేచి ఆ సభ్యుడు సభా కార్యక్రమాలకు ఆటంకం కల్గిస్తున్నందున ఆయనను ఒక రోజు పాటు సభ నుంచి నిషేధించే విషయం ఆలోచించాలని స్పీకర్‌కు సూచించారు.

అప్పుడు స్పీకర్ ఆ సభ్యుడు సభ నుంచి నిష్క్రమించ వచ్చునని అన్నారు.

దానితో గలభా ప్రారంభమైంది. ఈ సభలో సంపూర్ణ స్వేచ్ఛ లేదని ఆ సభ్యుడు వ్యాఖ్యానించారు. తర్వాత ఆయన అన్న మాటలు అరుపులలోకలసి పోయాయి. కమ్యూనిస్టు సభ్యులు ఆక్షేపణ తెల్పగా సభా నాయకునికి అలాటి సలహా ఇచ్చే అధికారం ఉన్నదని స్పీకర్ అన్నారు. "అంటే ప్రతిపక్ష సభ్యులకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసే అధికారం లేదన్న

(మిగతా 4వ పేజీలో)

బేగంబజార్ ప్రేలుడు ప్రమాదం

అసెంబ్లీలో ప్రస్తావన

హైద్రాబాద్, డిసెంబర్ 16

బేగంబజార్ ప్రేలుడు ప్రమాదం గురించి అసెంబ్లీలో స్వతంత్ర సభ్యుడు శ్రీ బస్వ మాణయ్య ప్రవేశపెట్టదలచిన వాయిదా తీర్మానాన్ని 74 నిబంధన ననుసరించి ముఖ్యమంత్రి దృష్టిని ఆ విషయంపైకి మళ్లిస్తూ ప్రవేశ పెట్టిన తీర్మానంగా పరిగణిస్తామని స్పీకర్ శ్రీ కాళీశ్వర్‌రావు నేడు అన్నారు. ఈ విషయంపై సంబంధిత మంత్రిగారు ప్రకటన చేయవచ్చు.

హైద్రాబాద్, డిసెంబర్ 16

ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యక్షుడు డా॥ మాలు మ్యాసిల [illegible] జనవరి 22,23,24 తేదీలలో జరుగనున్నది.

గొప్ప తగ్గింపు ధరల అమ్మకం

15-12-59 నుండి 31-12-59 వరకు మాత్రమే

సూటికి 6 1/4 మొదలు 37 1/2 వరకు

మంచి పట్టు చీరలు మరియు ఆర్ట్ సిల్క్ చీరలపై తగ్గింపు జరుపబడును

కంచి, బెంగుళూరు, తెనాలి, ధర్మవరం, మైసూరు, ప్రింటెడ్, పిన్ చీరలు మరియు కాశ్మీర్ ప్రింట్, సిల్క్ చీరలు, జరీ పట్టులు పై రాయితీ

న్యాయమైన తగ్గింపు

త్వరపడి సదవకాశమును వినియోగించుకొనండి

బెజుగం వెంకయ్య

[B. VENKAIAH]

[Laxmi & Co] కింగ్స్‌వే సికింద్రాబాద్, ఫోన్: 6848

వికారినామ సంవత్సరం
గురువారం, డిసెంబర్ 17,1959
మార్గశిర బహుళ విదియ
విదియ మ॥ 1-11
పునర్వసు తె॥ 5-23
వర్జ్యం సా॥ 4-17 మొ॥ 6-1 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

గురువారం, డిసెంబర్ 17 1959

స్థానిక సంస్థల సిబ్బంది వేతనాలు

స్థానిక సంస్థల జీత భత్యాలకు సంబంధించి, వేతనాల సంఘం చేసిన సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలను ఆర్థిక మంత్రి అసెంబ్లీలో ప్రకటించారు.

స్థానిక సంస్థల సిబ్బంది వేతనాలను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెంచాలన్న సంఘం ముఖ్య సిఫార్సును ప్రభుత్వం ఆమోదించటం అత్యంత హర్షనీయమైన విషయం. స్థానికసంస్థల సిబ్బంది జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలతో సాధ్యమైనంత వరకు సమానంగా పెంచటం దేశంలో మొదటి సారిగా మన రాష్ట్రంలోనే జరుగుతున్నది.

హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లు, రాష్ట్రంలోని ఇతర స్థానిక సంస్థలలో పని చేసే 20 వేల మంది ఉద్యోగులు వేతనాల సంఘం నివేదిక రెండవ భాగంలోని యీ సిఫార్సుల వల్ల లాభం పొందుతారు. వేతనాల హెచ్చింపు కారణంగా అదనంగా 135 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటించారు. అదనపు ఖర్చులో సగ భాగాన్ని ఆరు సంవత్సరాల పాటు గ్రాంట్ల రూపంలో ప్రభుత్వం భరిస్తుంది.

గత అక్టోబర్ నెల 1వ తేదీ నుంచి యీసిఫార్సులు అమలులోకి వచ్చినట్టు పరిగణిస్తారు.

పూర్తికాల ఉద్యోగులకు ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే కరువు భత్యం లభిస్తుంది. నాల్గవ తరగతి సిబ్బంది, లోయర్, అప్పర్ డివిజన్ గుమాస్తాలకు ప్రభుత్వ శాఖలలో పని చేసే అదే తరగతి ఉద్యోగులకు లభిస్తున్న వేతనాలే లభిస్తాయి.

స్థానిక సంస్థల సిబ్బంది జీత భత్యాలను పెంచాలని చాలా కాలంగా ఆందోళన జరిగినది. వారి జీతాలుకనీసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల స్థాయికైనా పెంచటం అవసరమన్న విషయాన్ని వేతనాల సంఘం గుర్తించటం, సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించటం కూడా ప్రశంసనీయం.

వేతనాల సంఘం సిఫార్సులను వెంటనే ప్రకటించాలని కోరుతూ ఇటీవల ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్ ఉద్యోగుల సంఘం ఆందోళన చేయాలని సంకల్పించినది. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాల దృష్ట్యా ఉద్యోగులు ఆందోళనను విరమించి, వివాదాస్పదమైన అంశాలేవైనా ఇంకా మిగిలి ఉంటే సంప్రదింపుల ద్వారా వాటిని పరిష్కరించుకొనటానికి ప్రయత్నిస్తారని ఆశించవచ్చు.

వికేంద్రీకరణ పథకం అమలు జరుగుతున్న దృష్ట్యా, స్థానిక సంస్థల సిబ్బంది బాధ్యతలు పెరిగాయి. ప్రజలు వారికి అప్పగించే బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించటానికి వారుకృషి చేయవలసి ఉంటుంది.

వికేంద్రీకరణకు పూర్వం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులు తృప్తికరంగా లేవు. కొన్ని చోట్ల సిబ్బందికి జీతాలను ఇవ్వటం కష్టమై, ప్రభుత్వ గ్రాంట్ల కోసం ఎదురు చూసిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఆదాయాన్ని అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థలో పన్నులు చెల్లించే ప్రజలు, ఉద్యోగులు పరస్పర సమస్యలను అవగాహన చేసుకొని వ్యవహరించటం అవసరం.

వేతనాల సంఘం నివేదిక మొదటి భాగంలోని సిఫార్సులను అమలు జరపటానికిగాను ప్రభుత్వం అదనంగా నాలుగు కోట్లు ఖర్చు చేయవలసి ఉంటుందని ఇదివరలో ప్రకటించారు. నివేదిక రెండవ భాగంలో సిఫార్సులను అమలు జరపటానికిగాను, గ్రాంట్ల రూపేణా మరో 67.5 లక్షల వ్యయాన్ని భరించటానికి ప్రభుత్వం సిద్ధపడినది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయాలు సమంజసమైనవని స్థానికసంస్థల సిబ్బంది అంగీకరించటం సముచితం.

మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు
ముఖ్యమంత్రి విజ్ఞప్తి

భోపాల్, డిసెంబర్ 15

సమ్మెను వెంటనే విరమించి, తమతో కలిసి విషయమై ప్రభుత్వంతో చర్చించ వలసిందిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూ నేడు ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి చేసారు.

భోపాల్-ఇందోర్ రేడియో స్టేషన్ నుంచి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేసారు.

కేంద్ర వేతనాల సంఘం సిఫార్సులు
శ్రీ వాసవదా అసంతృప్తి

కలకత్తా, డిసెంబర్ 15

కేంద్ర వేతనాల సంఘం నివేదికపై ఇండియన్ రైల్వే కార్మికుల ఫెడరేషన్ కార్యవర్గం వచ్చే 30 వ తేదీన అహ్మదాబాద్‌లో చర్చ జరపగలదని ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్.ఆర్. వాసవదా నేడు ప్రకటించారు.

వేతనాల సంఘం సిఫార్సుల పట్ల ఆయన వ్యక్తిగతంగా అసంతృప్తి ప్రకటించారు.

బ్రూక్ బాండ్‌లో కూలీల వేతనాలు
చెల్లింపులు సరిగా లేకపోతే కార్మిక సంఘం ప్రత్యక్షచర్య

ఘట్‌కేశ్వర్, డిసెంబర్ 16

ఘట్‌కేశ్వర్ బ్రూక్‌బాండ్ ఫ్యాక్టరీలో తాత్కాలిక పనివారలకు కూలీ సక్రమంగా, సరియైన మొత్తం ఇవ్వడం లేదనీ, యీ నెల 7వ తేదీ నుండి, ఎక్కువ మొత్తాలకు వోచర్లు తీసుకొని తక్కువ కూలి యిస్తున్నారనీ; దీనికి సంబంధించిన అధికారుల ప్రవర్తన విషయమై నిష్పాక్షిక విచారణ జరిపించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ బ్రూక్‌బాండ్ కార్మిక సంఘంవారు పై అధికారులను హెచ్చరించారు. శనివారం రోజులలోగా పై అధికారులు నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోతే కార్మిక సంఘం ప్రత్యక్ష చర్యకు దిగవలసి వుంటుందని ఆ సంఘం కార్యదర్శి శ్రీ కె.జి.కె. మూర్తి వ్రాస్తున్నారు.

భోపాల్, డిసెంబర్ 16

శాంతియాతోసి నగర్‌లో జట్టుగా కూర్చొని 'రామ్‌ధున్' పాడుతున్న కొంత మంది ఉద్యోగులను పోలీసులు నేడు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారి సంఖ్య తెలియలేదు.

నిజాం భవనంలో బానిసలు
దర్యాప్తు జరప వలసిందిగా మేజస్ట్రేట్‌కు సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

వయోజనులైన స్త్రీ, పురుషులను, బాల బాలికలను నిజాం నవాబు బానిసలుగా నిర్బంధించాడని ఆరోపిస్తూ న్యాయవాది శ్రీ బి. జి. కేస్కర్ అందజేసిన సమాచారంపై విచారణ జరప వలసిందిగా సుప్రీం కోర్టు నేడు హైద్రాబాద్ జిల్లా మేజస్ట్రేట్‌ను ఆదేశించినది.

హైద్రాబాద్ మేజస్ట్రేట్ ఉత్తర్వులపై నిజాం నవాబు చేసుకున్న అప్పీలును పురస్కరించుకుని హైద్రాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసినది.

రాజప్రముఖ్‌గా ఉన్న నిజాం నవాబు కనీసం 300 మంది వయోజనులైన స్త్రీలను, 100మంది పురుషులను, లెక్క లేనంత మంది బాలబాలికలను నిర్బంధించటం ద్వారా రాజభవన్‌ను జైలుగా చేసాడనీ, వారి జీవిత, మరణాలపై సర్వాధికారం చెలాయిస్తున్నాడనీ, తద్వారా ఐ.పి.సి. 346,370 సెక్షన్ల ప్రకారం నేరస్థుడనీ గత 1954వ సంవత్సరం ఏప్రిల్ నెల 27 వ తేదీన శ్రీ కేస్కర్ హైద్రాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ కోర్టులో సమాచార పత్రం దాఖలు చేసారు.

శ్రీ కేస్కర్ దాఖలుచేసిన సమాచార పత్రాన్ని పురస్కరించుకుని విచారణ జరగాలని మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేసారు. అయితే నిజాంనవాబు అప్పీలు చేసుకోగా, రాజ్యాంగం 361 (2) సెక్షన్ ప్రకారం రాజప్రముఖ్‌పై విచారణ జరగటానికి వీలు లేదంటూ హైకోర్టు మేజస్ట్రేట్ ఉత్తర్వులనుకొట్టి వేసినది.

కేస్కర్ తర్వాత సుప్రీంకోర్టుకు అప్పీలు చేసారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అనంతరం నిజాం రాజప్రముఖ్ కాదనీ, ఆయనకు రాజ్యాంగ రక్షణ లేదనీ, అందువల్ల హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేయకతప్పదనీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు తన తీర్పులో పేర్కొన్నారు.

మద్రాసు రాష్ట్రానికి కృష్ణా, గోదావరి మిగులు జలాలు
దక్షిణ ప్రాంతీయ మండలి చర్చించ వచ్చునట

మద్రాసు, డిసెంబర్ 15

దక్షిణ ప్రాంతీయ మండలి వచ్చే సమావేశంలో కృష్ణా, గోదావరి నదుల మిగులు జలాలను మద్రాసుకు తరలించే విషయమై చర్చ జరగవచ్చునని మద్రాసు వర్క్స్ మంత్రి శ్రీ కన్నం నేడు అన్నారు.

మిగులు నీటిని మద్రాసుకు తరలించే విషయమై ఆంధ్ర ప్రభుత్వం ఇదివరకే నివేదిక సమర్పించినదనీ, మద్రాసు ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీర్ కూడా తన అభిప్రాయాన్ని ప్రకటించారనీ అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈజిప్టులో భారత వ్యతిరేక ప్రచారం
లోక్‌సభలో శ్రీ సాదత్ అలీఖాన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో చైనా వార్తా సంస్థ రెండు నెలల క్రితం భారత వ్యతిరేక ప్రచారాన్ని చేసిందనీ, ఈ విషయాన్ని భారత ప్రభుత్వం అరబ్ రిపబ్లిక్ విదేశాంగ శాఖకు తెలియచెయ్యగా ఈ దుష్ప్రచారం విరమించబడిందనీ లోక్‌సభలో నేడు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు వెల్లడించారు.

కైరోలోని చైనా వార్తా సంస్థ, టిబెట్ సరిహద్దు వివాదం మొదలైన విషయాలపై చైనా ప్రభుత్వ ప్రకటనలను ప్రతిరోజూ విడుదల చేసేదనీ, పంచన్‌లామా ప్రకటనలు, చైనాను సమర్థించే కమ్యూనిస్టు రాజ్యాలలోని పత్రికల సంపాదకీయాలు రోజూ ప్రకటించబడుతుండేవనీ ఆయన అన్నారు. ఈ విషయంపై భారత ప్రభుత్వం అభ్యర్థనను పురస్కరించుకొని సంయుక్త అరబ్ రిపబ్లిక్ విదేశాంగ కార్యాలయం కైరోలోని చైనా రాయబారిని హెచ్చరించిన మీదట ఈ ప్రచారం విరమింపబడిందనీ శ్రీ సాదత్ అలీఖాన్ వివరించారు.

ఈజిప్టు, స్వీడన్ మొదలైన చిన్న దేశాలలో చైనా తన ప్రచార కార్యక్రమాన్ని కేంద్రీకరిస్తున్నదనీ, భారత ప్రభుత్వం తగిన విధంగా ప్రచారం చెయ్యలేకపోవడం వల్ల మన విధానం వారికి తెలియలేదనీ కొందరు సభ్యులు చేసిన ప్రస్తావనపై ప్రధాని నెహ్రూ కలుగజేసుకొని ఈ అభిప్రాయాలు వాస్తవం కాదని ఖండించారు.

కమ్యూనిస్టు సభలో కొట్లాట
ఇరువురి అరెస్టు

బర్ద్వాన్, డిసెంబర్ 13

బర్ద్వాన్ బహిరంగ సభలో జరిగిన అల్లరి సందర్భంగా పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు శాసన సభ్యుడు వినయకృష్ణ చౌదరిని, మరొక కమ్యూనిస్టు కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మీటింగును జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిందట

కమ్యూనిస్టుల మీటింగు ప్రారంభం కావడానికి ముందే, విద్యార్థులు ఉత్సవంగా, నినాదాలుచిక్కుకుంటూ, సభా స్థలం జేరుకొనగా, ఇరు వర్గాల మధ్య కొట్లాట జరిగింది. ఈ కొట్లాట సందర్భంగా పై ఇరువురు కమ్యూనిస్టులను అరెస్టు చేసి, కొంత సేపు అయిన తర్వాత విడుదల చేశారు.

రాజ్య సభలో కోరం సమస్య
సభ్యులకు మందలింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

గత శుక్రవారం సమావేశం కోరం లేక వాయిదా పడిన విషయాన్ని రాజ్య సభ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణ నేటి సమావేశంలో ప్రస్తావించారు. గత 7, 8 సంవత్సరాలలో కోరంలేక సభ వాయిదా పడడం ఇదే మొదటిసారి అని శ్రీ రాధాకృష్ణ అన్నారు. రాజ్య సభ సభ్యత్వం చాలా గౌరవప్రదమైన విషయమనీ, అయితే సభ్యులు తమకు ఈ సభ్యత్వం వల్ల సిద్ధించిన బాధ్యతలను నిర్వర్తించకపోతే వారి గౌరవాన్నీ, ప్రత్యేకతను పోగొట్టు కొనిన వారౌతారని అధ్యక్షులు అన్నారు

చిన్న తరగతి ఉద్యోగాలకు డిగ్రీలు అనవసరం
కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

ప్రభుత్వంలోని క్రింది తరగతి ఉద్యోగాలకు, కేంద్ర ప్రభుత్వం 3వ తరగతి ఉద్యోగాలలోగుమాస్తాల వర్గానికి చెందని ఇతర ఉద్యోగాలకు డిగ్రీలు ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం రద్దు చేసినట్లు నేడు వెలువడిన ఒక ప్రభుత్వ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన వయస్సు నిబంధనలు, విద్యార్హతల నిబంధనలు మార్చబడ్డాయనీ కూడా ఈ ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రభుత్వోద్యోగాలకు డిగ్రీల అవసరమా అన్న విషయాన్ని పరిశీలించడానికి 1955లో ప్రభుత్వం నియమించిన ప్రభుత్వోద్యోగుల అర్హతా విషయాలను పరిశీలనా సంఘం సూచనల మేరకు ఈ మార్పులు చేయబడినట్లు ఈ ప్రకటనలో వివరించ బడింది.

షార్ట్‌హాండ్, టైపు రైటింగ్ పరీక్షలు

హైద్రాబాద్, డిసెంబర్ 16

సాంకేతిక విద్య, శిక్షణ రాష్ట్ర బోర్డు ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్-దక్కన్‌చేత దిగువ పేర్కొన్న ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు (తెలంగాణా ప్రాంతం) హైద్రాబాద్‌లోని ప్రభుత్వ టి కళాశాలలో ఆయా పరీక్షలకు ఎదురుగా పేర్కొనబడిన తేదీలలో జరుపడతాయి:-

ఇంగ్లీషు షార్ట్‌హాండ్, టైపురైటింగ్ డిసెంబర్ 28 నుంచి 31 వరకు.
హిందీ షార్ట్‌హాండ్, టైపురైటింగ్ డిసెంబర్ 28 నుంచి 29 వరకు.

ఈ పరీక్షలకు పరిగణింపబడిన విద్యా సంస్థల ద్వారా హాజరవుతున్న అభ్యర్థులు తమ ప్రవేశానుమతి పత్రాలను ఆయా సంస్థల అధిపతుల నుంచి పొందవచ్చును. ప్రయివేటు అభ్యర్థుల ప్రవేశానుమతి పత్రాలు వారు తమ దరఖాస్తు ఫారములో తెలిపిన చిరునామాలకు పంపబడినవి.

సంపాదక లేఖలు

వెల్దుర్తికి రోడ్డు

ఆర్యా! మా వెల్దుర్తి గ్రామము మాసాయిపేట స్టేషన్‌నకు 7 మైళ్ళ దూరములోను, మెదక్‌నకు 15 మైళ్ళ దూరములో నున్నది. ఇది మెదక్ తాలూకాలోని పెద్ద గ్రామములో ఒకటి. ఇక్కడ ఒక మాధ్యమిక పాఠశాల, యూనాని దవాఖాన, అటవీ శాఖ కార్యాలయము, పోలీసు స్టేషన్ ఒక తపాలా కచేరి కలవు, ఇన్ని ఉన్నా మా గ్రామానికి చుట్టు ప్రక్కల నున్న గూడెములకును రోడ్డు సౌకర్యము లేక చాలా ఇబ్బందిగా నున్నది కాబట్టి సమితి, పరిషత్తు అధికారులు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం వెంటనే కలిగించ గోరుతున్నాను.

ఎన్. వెంకటేశం

కలప ఇంజినీరింగ్‌లో శిక్షణ
జాతీయ భవన నిర్మాణ సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

జాతీయ భవన నిర్మాణ సంస్థ ఏర్పాటుచేసిన 4 వారాల కలప ఇంజినీరింగ్ శిక్షణ తరగతులను డెహ్రాడూన్‌లో అటవీ పరిశోధనా సంస్థ ప్రెసిడెంట్ శ్రీ ఆర్. యస్. దత్తా సోమవారంనాడు ప్రారంభించారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు పంపిన 20 మంది ఇంజనీరులు ఇందులో పాల్గొంటున్నారు. వీరికి కలప కొయ్యడం, కలప రకాలను గుర్తించడం, కలపకు రాగల తెగుళ్లు, చేవ తెప్పించడం, కలప ఇంజినీరింగ్‌లలో శిక్షణ గరుపుతారు. ఈ సందర్భంలో శ్రీ దత్తా ప్రసంగిస్తూ కలపను గురించి అన్ని సంగతులు పూర్తిగా తెలియక పోవడంచేతనే ఏవో కొన్ని రకాలను మాత్రమే విరివిగా వాడడం జరుగుతోందనీ. గడచిన 30 సంవత్సరాలలోనూ తమ సంస్థ అనేకరకాల అజ్ఞాత రకాలను గురించి పరిశోధనలు జరిపిందనీ వాటికి సంబంధించిన వివరాలన్నీ తమ వద్ద ఉన్నాయనీ అన్నారు.

ఢిల్లీలో స్వతంత్ర యోధుల స్మారక చిహ్నం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

స్వతంత్ర పోరాటంలో మరణించిన వీరుల స్మారక చిహ్నంగా ఒక కాంస్య విగ్రహం ఢిల్లీలో నెలకొల్పాలని నిర్ణయింప బడిందని నేడు లోక్ సభలో వర్క్స్‌శాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చైనా ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం!
నెహ్రూ, ఐసెన్‌హోవర్ చర్చలపై పెకింగ్ పత్రిక వ్యాఖ్య

పెకింగ్, డిసెంబర్ 15

ఇటీవల న్యూఢిల్లీలో జరిపిన సంభాషణలలో టిబెట్ సమస్యను కూడా చర్చించి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, భారత ప్రధాని నెహ్రూ చైనా ఆంతరంగిక వ్యవహారాలలో అనవసర జోక్యం కలుగజేసుకొన్నారని పెకింగ్ ఈవినింగ్ న్యూస్ ఈరోజు రాత్రి ఆరోపించినది.

రాజ్య సభలో భూపేష్ గుప్తకు రాధాకృష్ణ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

అధ్యక్ష పీఠాన్ని ధిక్కరించటం మానక పోతే చర్యగైకొనవలసి వస్తుందని రాజ్యసభ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణ నేడు కమ్యూనిస్టు సభ్యుడు భూపేష్‌గుప్తను హెచ్చరించారు.

మైసూర్‌లో అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవాలను గూర్చి ప్రస్తావన వచ్చిన సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణపై హెచ్చరిక చేసారు.

మైసూర్‌లో కొందరు విద్యార్థుల రౌడీ చర్యలను విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి ఖండించగా శ్రీ భూపేష్‌గుప్త అందుకు పదే పదే అభ్యంతరం చెప్పారు.

ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ కూడా ఒకటి రెండు సార్లు శ్రీ భూపేష్‌గుప్తకు చెప్పి చూశారు అయితే అందువల్ల ప్రయోజనం కనిపించకపోగా "మీరు ఇంకా ఇలాగే ప్రవర్తిస్తే ఏదో ఒకటి చేయవలసిఉంటుంది"ని హెచ్చరించారు.

పథారియా ప్రాంతంలో సరిహద్దుల గుర్తింపు

కరీంగంజ్, డిసెంబర్ 15

పథారియా పర్వత ప్రాంతంలోని తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల గుర్తింపు కార్యక్రమం ప్రారంభమైనది.

అస్సాం, తూర్పు పాకిస్తాన్ డిప్యూటీ డైరెక్టర్ల అధ్వర్యంలో గుర్తింపు జరుగుతున్నది.

ఇండోనీషియా పోలీస్ మంత్రి బర్తరఫ్

జకార్తా, డిసెంబర్ 15

ఇండోనీషియా స్టేట్ పోలీస్ ప్రధాన అధికారి, పోలీస్ వ్యవహారాల మంత్రి అయిన శ్రీ సుకాంతో జొక్రోడియాట్మోడోజోను పదవుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తున్నట్టు అధ్యక్షుడు సుకర్నో నేడు ఉత్తర్వులను జారీ చేసారు.

స్టేట్ పోలీస్ అధికారులలో వివరం తలియని పరిణామం సంభవించిన కారణంగా అధ్యక్షుడు పై ఉత్తర్వులను జారీ చేసారు.

పై అధికారులు దోవతప్పి వ్యవహరిస్తున్నట్టు సుకాంతో నిన్న ఒక ప్రకటనలో వివరించారు.

కమతాల గరిష్ఠ పరిమితి బిల్లు
నిజామాబాద్‌లో సంయుక్త సెలక్ట్ కమిటీవారి పర్యటన

హైద్రాబాద్, డిసెంబర్ 16

1958వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్ట్ కమిటీవారు యీ బిల్లుపట్ల ఆసక్తివున్న వ్యక్తులనుంచి, సంస్థలనుంచి సాక్ష్యాలనూ, విజ్ఞాపనా పత్రాలను సేకరించడానికిగాను నిజామాబాద్ కలెక్టరు కార్యాలయంలో 1960 జనవరి 8వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2-30 గంటల నుంచి సాయంకాలం 5 గంటలవరకు సమావేశమై 9వ తేదీ నాడు బోధన్‌కి వెడతారు.

ఈ కమిటీ ముందు సాక్ష్యం ఇవ్వకలిగిన లేదా విజ్ఞాపనా పత్రాలను దాఖలు చేయదలిచిన వ్యక్తులు, సంస్థలు ఆ ప్రకారం చేయవచ్చును.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం

లండన్, డిసెంబర్ 15

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం వచ్చే మే నెల 3 వ తేదీన లండన్‌లో జరుగుతుందని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి పదవి
నెల రోజుల లోపుగానే శ్రీ సంజీవరెడ్డి రాజీనామా

హైద్రాబాద్, డిసెంబర్ 16

ఇంకా ఒక నెల కంటే ఎక్కువ కాలం తాము ముఖ్యమంత్రిగా ఉండబోవడం లేదనీ, ఏ పరిస్థితులలోను బెంగుళూరు కాంగ్రెస్ మహాసభల అనంతరం ముఖ్యమంత్రి పదవిలో తాము ఉండేది లేదనీ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారన్నారు.

సెక్రటేరియట్ సిబ్బంది తరపున జరుగుతున్న ఆంధ్రవైజ్ఞానిక వారోత్సవాలు ప్రారంభిస్తూవారు పై విషయం వెల్లడించారు.

ఉత్సవాల సంఘాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ పురుషోత్తం పాయ్ ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ ఇంకా కొన్ని నెలల పాటు శ్రీ సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండనున్నారనీ, అది తమందరికీ అత్యంత ఆనందదాయకమనీ అన్నందున సంజీవరెడ్డిగారు ఈ విషయంలో అపోహలు పోగొడుతూ పై విధంగా వెల్లడించారు.

రాష్ట్రంలో ఐక్యత సాధించే ఉద్దేశంతో యింకా అంతా ఒక నెల రోజులకు లోపుగానే ముఖ్యమంత్రిగా తాము ఉండబోతున్నట్లుగూడా వారు తెలిపారు

నా పదవీ కాలంలో కొందరికి కష్టం కల్గించే చర్యలేమైనా జరిపి ఉంటే, దానికి వ్యక్తిగత, ఇతర సంకుచిత దృక్పథం కారణం గాదనీ, విశాల దృక్పథంలో ఒకటుల జన శ్రేయస్సు దృష్టితోనే అలాంటి చర్యలు ఏవైనా తీసుకోవడం జరిగిందనీ అంటూ, గత కొంత సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రగతి మార్గాన బాగా పురోగమించిందనీ అదే వేగంతో రాష్ట్ర ప్రగతిని సాగిస్తూండాలనీ వారు ఉద్బోధించారు.

రాష్ట్రం అంతటా బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలలు

హైద్రాబాద్, డిసెంబర్ 16

అంచెల వారీ కార్యక్రమానుగుణ్యంగా రాష్ట్రంలోని అన్ని ట్రెయినింగ్ స్కూళ్ళను, బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రశ్నోత్తరాల సమయంలో నిన్న తెలిపారు.

అందువల్ల రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ట్రెయినింగ్ స్కూల్సును రద్దుచేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందని వారన్నారు.

మామూలుగా బేసిక్ ట్రెయినింగ్ రెండు సంవత్సరాల కోర్సనీ, అవసర పరిస్థితులలో ఏర్పాటు చేసే ఎమర్జెన్సీ కోర్సు మాత్రం ఒక సంవత్సరంకోర్సుగా వుంటుందనీ వారు తెల్పారు.

విజయవాడకు మహిళా కళాశాల

విజయవాడ ప్రజలు ధనము, కాలేజి భవనాల నిర్మాణానికిభూమివిరాళంగా యిస్తూ ముందుకు వస్తే, అక్కడ మహిళలకు ప్రత్యేకంగా ఆర్ట్స్ అండ్ సైన్సుకాలేజి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చేతనైన సాయం చేస్తుందని ముఖ్యమంత్రి హామీయిచ్చారు. దీనికి ముందే సభలో యీ విషయమై ఆర్థిక మంత్రి జవాబుచెబుతూ ప్రయివేటుగా కాలేజి ప్రారంభిస్తే ప్రభుత్వం గ్రాంట్లు రూపంలో తోడ్పడే విషయం పరిశీలించగలదని ఆర్థిక మంత్రి అన్నారు. ఈ సందర్భంగా బయలుదేరిన ప్రశ్నపరంపరలపై ముఖ్యమంత్రి కలుగజేసుకొని పై విధంగా మాటయిచ్చారు.

జీపు తలక్రిందులై నల్గురు మరణం

రూర్కెలా, డిసెంబర్ 16

ఇక్కడికి 85 మైళ్ళ దూరంలో హిందుస్తాన్ ఉక్కు ఫ్యాక్టరీకి చెందిన గనుల ప్రాంతంలో ఒక జీపు తల్లక్రిందులై లోయలో పడిన కారణంగా నల్గురు మరణించటం, మరిముగ్గురు గాయపడటం జరిగినది.

సోవియెట్ పార్లమెంట్ అధ్యక్షుని గౌరవార్థం లోక్‌సభ స్పీకర్ విందు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

సోవియెట్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీ పి. లొబనోవ్ గౌరవార్థం లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు ఒక విందు చేశారు. రంగూన్ నుంచి మాస్కో వెడుతూ ఉండగా శ్రీ లొబనోవ్ న్యూఢిల్లీ వచ్చారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, పార్లమెంట్ సభ్యులు, రష్యారాయబారి శ్రీ బెనెడిక్టోవ్ విందుకు హాజరైనారు.

ప్రజలకు శుభవార్త!

సమస్త నేత్రరోగములకు అనగా కండ్లు ఎరుపు, మంట, నీరుకారుట, పువ్వు, దూరము లేక దగ్గర చూపు తగ్గుట మొ॥ వ్యాధులకు హైద్రాబాద్ స్టేట్ ప్రఖ్యాత కంటివైద్యులు డా॥ లుఖ్మాన్‌గారిని ఇప్పుడు వారి నూతన ప్రదర్శనశాల జనతా ఆప్టీషియన్స్ యందు సంప్రదించండి. దీనికి మే 1-వ తేది 1954 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌ॥ వైద్యశాఖ మంత్రి గారిచే ప్రారంభోత్సవము చేయబడెను. సరియైన విలాసము జ్ఞాపకముంచుకొనుడు. హెడ్డాఫీసు:

జనతా ఆప్టీషియన్స్

ఇక్కడ డాక్టర్ లుఖ్మాన్‌గారు ప్రత్యేకించి పరీక్షించెదరు. (మురళీధర్ బాగ్ సమీపాన, న్యూపలస్ విహార్ ఎదుట) నిజాంపాలెరోడ్, హైద్రాబాద్.

గమనిక: మా ప్రదర్శనశాలకు వచ్చునప్పుడు డాక్టర్ లుఖ్మాన్ అను బోర్డును చూచి రాగలరు.

కావలెను

ప్రతి తాలూకాలోను, హైద్రాబాద్, సికింద్రాబాద్ పట్టణములలోను ఈ సంస్థలో ప్రజలను సభ్యులుగా చేర్పుటకు తగిన అర్హతకల వారు కావలయును. వారు ఉరుదు, తెలుగు భాషలు బాగుగా తెలిసిన వారై యుండవలయును. వారికి జీతము రు. 60-10-120 మరియు దినమునకు రు. 1-50 న. పై. బత్తెము ఇవ్వబడును.

కావలసిన వారు ధరకాస్తులను 20-12-59 కి మాకు చేరునట్లును, మురియు వారు 21-12-59 న ఇచ్చటకు స్వయముగా రావలయును.

పూర్తి వివరములతో ఈ క్రింది చిరునామాకు వంపవలెను.

The M. C. C.
Chowraha Charminar
Hyderabad-2.

రు. 6/ కు వాచి



15 జ్యూయల్స్ రిస్టు వాచీ 5 ఏండ్ల గ్యారంటీతో రు. 6-కు మా చెయిన్ సిస్టమ్ స్కీంక్రిందదొరుకును. పోస్టేజి అదనం. మా కామిన

వరంగల్ అటవీ శాఖ

వేల విక్రయ ప్రకటన

దీని మూలముగ సమస్త జనులకు తెలియ పర్చడము యేమనగా వరంగల్ డివిజనల్ అటవీశాఖ యొక్క ఈ క్రింద జతపరచ బడిన, బేరూన్, కర్రకూపుల యొక్క వేలములు 23, 24, డిసెంబర్ 1959 బుధవారం; గురువారం పగలు 11 గంటలకు వరంగల్ అటవీ శాఖ కార్యాలయములో జరుగును.

1. కర్రకూపులు (45)
2. బేరూన్ కర్ర (14)

మొత్తము 59

(సం) వి. సీతరామశాస్త్రి,
వరంగల్ అటవీశాఖ కార్యాలయ అధికారి.

చిట్ టెండరు నోటీసు పబ్లిక్ వర్క్సు శాఖ

5-1-60వ తేదీ సాయంకాలం 4 గం. లు వరకు ధనిశేశ్వరం గోదావరి హెడ్ వర్క్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీసులో అఖండ గోదావరి కుడిగట్టు అభివృద్ధి చేయుటకై యీ దిగువ నుదహరించిన పనులకు టెండర్లు తీసుకొన బడును.

క్ర సం	పని పేరు	ధరావత్తు సొమ్ము	టెండరు పెడ్యూలు ఒక్కొక్క దానిఖరీదు	టెండరు పెడ్యూలు అందచేయ బడు తేదీ.	టెండరు ఫారం
1.	అఖండ గోదావరి కుడిగట్టు అభివృద్ధి చేయబడుటకు మై. 6/0 నుంచి మై. 9/0 వరకు.	రు. 3000	రు. 10-20	10-12-'59 నుంచి	కే-2
2.	మై. 9/0 నుంచి మై 12/0 వరకు	2700	10-20	,,	,,
3.	మై. 12/0 నుంచి మై. 15/0 వరకు	2900	10-20	,,	,,
4.	మై. 15/0 నుంచి మై 18/0 వరకు	3500	10-20	,,	,,
5.	మై. 18/0 నుంచి మై 22/0 వరకు	3100	10-20	,,	,,

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్,
ధనిశేశ్వరం సర్కిల్, ధనిశేశ్వరం.

10 వ సంయుక్త వారం!
సాహితీ ఆర్ట్ వారి
బండ రాముడు
రీగల్ రాహత్ భారత్ ప్రభాత్
హైదరాబాద్ ముషీరాబాద్ మహబూబ్‌నగర్ నిజామాబాద్
(Nima) — పూర్ణ రిలీజ్ —

4 వ సంయుక్త వారం!
ఎమ్. ఎ. వి. పిక్చర్స్ వారి
ఆ లు మ గ లు
తారాగణం: జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి వగైరా
కమల్ చిత్ర రామా
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
[Trupix] ఆటల సమయాలు: 6-00, 9-30 —ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!
సెనిల్ బి. డి మిల్లీ సమర్పించు
ది టెన్ కమాండ్‌మెంట్స్
టెక్నికలర్ — పారమౌంట్ పిక్చర్ — విస్టావిజన్
దీపక్ - హైదరాబాద్. ఫోన్ నెం: 2697
ఆటల సమయాలు: 5-00, 9-15.
—పొచ్చింపు రేట్లపై—

7 వ సంయుక్త వారం!
శ్రీ సారథి స్టూడియోస్ వారి
భాగ్యదేవత
(సారథి స్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)
ప్యారడైజ్ శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
సికింద్రాబాద్ వరంగల్
ఆటలు: 6-00, 9-30. గం.
(Trupix) — నవ యుగ రిలీజ్ —

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-చిట్ టెండర్ నోటీసు

పబ్లిక్ వర్క్సు శాఖ రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధములయిన ఫర్ముల నుంచి ఈ దిగువ పేర్కొన్న పనికి సీలు చేసిన టెండర్లు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం (ఉజ్జాయింపు)	కంట్రాక్టు స్వభావం	బయానా సొమ్ము	కంట్రాక్టు కాలం	టెండరు ఫారం ఖరీదు
1.	హైద్రాబాద్ మెంటల్ హాస్పిటల్ యెఱ్ఱగడ్డలో భోజనశాల మరియు వంటశాల నిర్మాణం బేస్ మెంట్ లెవెల్ వరకు.	1,44,000/-	పీస్ వర్కు K-2	3,600/-	12 నెలలు	రూ న. పై 15 - 30

1. 28-12-59 సా॥ 3 గం॥ వరకు టెండర్లు తీసుకొనబడును.
2. టెండర్లు 28-12-59 సా॥ 4 గంటలకు ఈ దిగువ సంతకం చేసిన అధికారిచే విప్పబడును.
3. 16-2-59 నుంచి 24-12-59 వరకు ఆఫీసు పని చేయు రోజులలో పై పనికి టెండరు ఫారములు పైన పేర్కొన్న ఖరీదుకు అమ్మబడును.
4. అగ్రిమెంటు బాండుపై సంతకం చేసిన 2 నెలల లోపుగా పని పూర్తి చేయవలయును.
5. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంప నర్హులు.
6. పై పని యం. డి యస్. యస్ పద్ధతిని అనుసరించి జరుగవలెను.

టి. విశ్వనాథ్ రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి హెడ్ క్వార్టర్స్ సర్కిల్,
హైద్రాబాద్-దక్కన్.

శ్రీకాకుళం జిల్లాలో గవర్నర్ పర్యటన

హైద్రాబాద్, డిసెంబర్ 15

గవర్నర్ శ్రీమతి లలితా సచార్ తోకలిసి 10-12-59 సాయంకాలం అనాథ నిలయాన్ని సందర్శించారు. వారివెంట జిల్లా కలక్టర్ శ్రీ మహమ్మద్ మొహిబుల్లా ఉన్నారు.

సర్వీసుగిల్డు శ్రీ కాకుళం శాఖ కార్యదర్శి శ్రీ బి. ఎస్. శాస్త్రి గవర్నర్ దంపతులకు అనాథ నిలయాన్ని చూపించి, నిలయం కార్యకలాపాలను అక్కడగల 15 మందికి కల్పించే సౌకర్యాలను గురించి వివరించారు. పిమ్మట ఒక సభ ఏర్పాటు చేయబడింది. నిలయం చరిత్రను గురించి కార్యదర్శి శ్రీ బి. ఎస్. శాస్త్రి నివేదికను చదివారు ఈ సందర్భంలో మాట్లాడుతూ ఈ సంస్థ కార్యకలాపాల అభివృద్ధిపట్ల గవర్నర్ సంతృప్తి వెల్లడించారు. భారతీయుల కారుణ్యంపట్ల ఆయన విశ్వాసం వెల్లడించారు "ఆస్పత్రులు, పాఠశాలలు, దేవాలయాల నిర్మాణం పెక్కు ఇతర సత్కార్యాలు మన ప్రజలదయాగుణానికి నిదర్శనం."

గవర్నరు యీ నిలయానికి రూ. 100 విరాళమిచ్చారు. శ్రీమతి లలితా సచార్ నిలయంలోని వారికి బట్టలు యిచ్చారు శ్రీ జి. వి. లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

మహిళా మండలి

అదేరోజు శ్రీమతి సలితా సచార్ మహిళామండలిని దర్శించారు. ఈ సందర్భంలో ఏర్పాటైన బహిరంగ సభలో మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి జి లక్ష్మీకాంతమ్మ మండలి ఆశయాలు, కార్యకలాపాలు, అవసరాలను వివరిస్తూ నివేదికను చదివారు.

సభకు వచ్చిన స్త్రీలంతా సాంఘిక సేవచేస్తే చాలా అభివృద్ధిని సాధించవచ్చునని సభలో ప్రసంగిస్తూ శ్రీమతి లలితా సచార్ అన్నారు. కుమారుల వివాహానికి కట్నం తీసుకోమని తల్లిదండ్రులు నియమం పూనితే తప్ప కట్నం సమస్య పరిష్కారం కాదన్నారు స్త్రీలు మంచిపని చేయాలని అనుకుంటే ఆస్పత్రులలో డాక్టర్లు, పాఠశాలల్లో ఉపాధ్యాయులకంటే వారే ఎక్కువ చేయగలరన్నారు. శిశు ప్రదర్శన, ఆటలు, విచిత్ర వేషధారణ, సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొని గెలుపొందినవారికి ఆమె బహుమతులు పంచిపెట్టారు.

ఆమె మహిళామండలి ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. మహిళామండలి సంయుక్త కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

పార్వతీపురంలో

గవర్నర్ సతీసమేతుడై 11 వ తేదీన ఉదయం 8-30 గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి పార్వతీపురం వెళ్లారు. పాలకొండ, వీరఘట్టం, తోటపల్లిలలో ప్రజలు ఆయనను పుష్పమాలాలంకృతులను చేశారు. పార్వతీపురం ఆర్. డి. ఓ. సబ్-కలక్టర్ బంగలాలో ఆయనకు స్వాగతం చెప్పారు పిమ్మట ఆయన శా. స. స. శ్రీ వి. సి. హెచ్. దేవ్, వివిధ సంస్థల ప్రతినిధులకు దర్శనమిచ్చారు.

సాయంకాలం శాసన సభ్యుడు. శ్రీ వి సి. హెచ్. దేవ్, విశాఖ పట్నం ఆంధ్ర షెడ్యూల్డు జాతుల సహకార, ఆర్థిక కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ లక్ష్మయ్యరెడ్డిగారలు గవర్నర్ దంపతులకు కార్పొరేషన్ గిడ్డంగుల వద్ద స్వాగతం చెప్పారు. జనరల్ మేనేజర్ గవర్నర్‌కి గిడ్డంగులను చూపించి కార్పొరేషన్ పనిచేసే విధానాన్ని వివరించారు.

ముఖ్యంగా ప్రజలను కలుసుకుందుకై రాష్ట్రం వివిధ ప్రాంతాలలో తాము పర్యటిస్తున్నామని ఒక సభలో ప్రసంగిస్తూ గవర్నర్ చెప్పారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం గిరిజనులకు చాలాసౌకర్యాలనుకల్పిస్తున్నదన్నారు. వారి సంక్షేమానికై ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను ఉత్తమంగా వినియోగించుకోమని ఆయన వారికి సలహా చెప్పారు. ప్రజలు అడవుల రక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు.

గవర్నర్ ప్రభృతులకు కాకిలిలో జిల్లా అడవుల అధికారి స్వాగతం చెప్పారు. గవర్నర్‌కి జీడిమామిడి వగైరా తోటలు చూపించబడినవి.

గవర్నర్ దంపతులు పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలోని గిరిజన కాలనీ బటుపుకోట పాడును దర్శించారు. అక్కడ గిరిజన కుటుంబాలకై 74ఇళ్ళు కట్టబడినవి.

సర్వీసు గిల్డు సరఫరా చేసిన వస్త్రాలను శ్రీమతి లలితాసచార్ పంచిపెట్టారు. గవర్నర్ మిఠాయిలకై గిరిజన బాలికలకు రూ. 20 ఇచ్చారు. గిరిజనులకు రూ. 10 యిచ్చారు.

గుమ్మలక్ష్మీపురంలో ఉన్నత పాఠశాల సింహద్వారంవద్ద ఏజన్సీజిల్లా విద్యాధికారి శ్రీ బి. ఆర్. లింగం. ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడూ గవర్నర్‌కి స్వాగతం చెప్పారు, గవర్నర్ దంపతులు కొంత సేపు విద్యార్థుల పాటలు విన్నారు. పిమ్మట గవర్నర్ మిఠాయిలు వగైరాలకై విద్యార్థులకు రూ. 100 లు యిచ్చారు.

గవర్నర్ దంపతులు భద్రగిరిలో కమ్యూనిటీమేలాను తిలకించారు వారికి మేలా ప్రవేశద్వారం వద్ద భద్రగిరి బి డి ఓ. శ్రీ తిరుపతిరావు, సీతంపేట బి.డి ఓ శ్రీ వై. సీతారామమూర్తి, శా స న. శ్రీ లక్ష్మునాయుడు గారలు స్వాగతం చెప్పారు.

గవర్నర్ స్టాలులన్నిటిని చూశారు. రాత్రి మేలా ఆవరణలో విశాఖపట్నం ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరుచే బుర్రకథ ఏర్పాటు చేయబడింది. గవర్నర్ భద్రగిరి నుంచి పార్వతీపురం వెళ్ళారు.

పాఠశాల సందర్శన

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సతీసమేతులై 12-12-59వ తేదీనపార్వతీపురంజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలనుదర్శించారు. జిల్లాలో మొదటిసారిగా జరిగిన గ్రిగ్ ఆటలపోటీలను వారుతిలకించారు. ఆటలపోటీలు ముగిసినపిమ్మట ప్రధానోపాధ్యాయుడు వారికి స్వాగతపత్రాన్ని సమర్పించారు. వ్యాయామ అసోసియేషన్ కార్యదర్శి నివేదికనొకదానిని చదివారు. అంతకుముందు జిల్లాలోని పాఠశాలల మధ్య జరిగిన వివిధ పోటీలలో గెలిచిన వారికి శ్రీమతి సచార్ బహుమతులను పంచిపెట్టారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆటల పోటీలను చక్కని పద్ధతిలో ఏర్పాటు చేసినందుకు అర్హులైనజర్లను, అసోసియేషన్లను గవర్నర్ అభినందించారు. ఆటల ప్రాముఖ్యం గురించి మాట్లాడుతూఅవి దేహారోగ్యానికి ఉద్దేశించబడినవన్నారు. మనోవ్యాయామానికి కూడా అంత అవసరమూ ఉందన్నారు.

సంయుక్త కార్యదర్శి వందన సమర్పణ చేశారు. ఉదయం ఉత్సవం జనగణమన గీతంతో సమాప్తమైంది.

బహిరంగ సభ

పదివేలమందిగల సభలో ప్రసంగిస్తూ, రాష్ట్రి పెద్దగా సాధ్యమైనంత మంది ప్రజలను చూడటం తమ విధియనీ, అందువల్లనే రాష్ట్రం వివిధ ప్రాంతాలలో తాము పర్యటిస్తున్నామనీ గవర్నర్ చెప్పారు. వెనుకబడిన ప్రజల ప్రస్తుత జీవన పరిస్థితుల్ని మార్చాలని ప్రభుత్వం చాలా ఆతురపడుతున్నదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వం మామూలు ఖర్చుగాక ప్రణాళికాపథకాలపై రూ. 6 కోట్లు ఖర్చుపెడుతున్నదన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలన్నిటిని ప్రభుత్వం క్రమేణా కల్పించగలదన్నారు. కాని చిక్కులన్నీ ఒక్కనాటితోనే తీరవు: అభివృద్ధి కార్యాక్రమాలపాలలో ప్రభుత్వోద్యోగుల పాత్రను గురించి మాట్లాడుతూ వారు కష్టపడి పనిచేయాలనీ, ప్రజలను ప్రేమించాలని అన్నారు. దేశాభివృద్ధికై ప్రజలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. యువకులను దేశసైనికులుగా అభివర్ణిస్తూ వారు నైతిక ప్రమాణాలను అభివృద్ధిపరచుకోవాలని ఉద్బోధించారు. స్త్రీలు పవిత్రమైన, శక్తిపూరితమైన వాతావరణాన్ని కల్పించాలనీ, పిల్లలపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలనీ, పురుషులు పొరపాటుపనులు చేయకుండా చూడాలనీ విజ్ఞప్తి చేశారు.

తరువాత గవర్నర్ దంపతులు పార్వతీపురం నుంచి విశాఖపట్నం వెళ్ళారు. గవర్నర్ 7-12-59న శ్రీకాకుళం చేరారు. జిల్లా వివిధ ప్రాంతాలలో అయిదు రోజులపాటు పర్యటించిన పిదప ఆయన 12వ తేదీన శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వెళ్ళారు.

నిరశనవ్రతం విరమణ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 16

ఖాదీగ్రామ వికాస డెవలప్‌మెంట్ కార్యాలయం తరపున జనవరి చివరలోగాని ఫిబ్రవరి తొలి భాగంలో గాని అంబర్ చరఖా శిక్షణ ఏర్పాటు చేయబడునని హామీ యిచ్చినందున, డాక్టర్ గోపాల్‌గారు నిరశన వ్రతం విరమించారు.

ఆంధ్రాభ్యుదయ ఉత్సవాలు

పోటీల ఫలితాలు

హైద్రాబాద్, డిసెంబర్ 15

ఉస్మానియా విశ్వవిద్యాలయ అఖిల కళాశాలల ఆంధ్ర విద్యార్థి 'సమిష్టి' సంఘము ఆధ్వర్యంలో జరుగుతున్న దశమ ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భముగ నిర్వహించబడిన వివిధ పోటీలలో క్రింది వారు బహుమతులను పొందారు. డిసెంబర్ 20 వ తేదీన బహుమతి ప్రదానం జరుగుతుంది.

కళాశాల వక్తృత్వం

ప్రథమ బహుమతి శ్రీ ప్రభాకర రావు ('లా' మార్నింగ్ కళాశాల), ద్వితీయ బహుమతి యస్. సోమన్న (నిజాం కళాశాల), ప్రత్యేక బహుమతి కుమారి జి. అండాళు (మహిళా కళాశాల), జట్టు బహుమతి 'లా' సాయంకళాశాల.

ఉన్నత పాఠశాల వక్తృత్వం

ప్రథమ బహుమతి యస్ ప్రహ్లాద కుమార్ (కేశవ స్మారక హైస్కూల్) ద్వితీయ బహుమతి రామగోపాల్ రావు (కేశవ స్మారక హైస్కూల్), తృతీయ బహుమతి సూర్యనారాయణ (మెథడిస్ట్ హైస్కూల్), జట్టు బహుమతి కేశవ స్మారక విద్యాలయం.

ఆంధ్రేతరుల వక్తృత్వం

ప్రథమ బహుమతి కె. జి కామత్ (ఆర్ట్స్ కళాశాల). ద్వితీయ బహుమతి రమేశ చంద్ర అగ్రవాల్ (సిటీ కళాశాల), తృతీయ బహుమతి గోవర్ధన్ సెకానూని (సైఫాబాద్), ప్రత్యేక బహుమతి కుమారి శాంతిమూర్తి (మెడికల్ కళాశాల).

కర్ణాటక సంగీతం

ప్రథమ బహుమతి ఎ వి. సావిత్రి (ఉస్మానియా సైన్స్ కళాశాల), ద్వితీయ బహుమతి టి. డి. వత్సల (ఉస్మానియా మహిళా కళాశాల), తృతీయ బహుమతి కె రాజశర్మ (వేదాంత వర్ధనీ కళాశాల).

లలిత సంగీతం

ప్రథమ బహుమతి ఎ. వి. సావిత్రి (ఉస్మానియా సైన్స్ కళాశాల), ద్వితీయ బహుమతి టి. వి. దేశికన్ (సికింద్రాబాద్ సైన్స్ కళాశాల), తృతీయ బహుమతి యం. శాంత (ఆర్. వి. వి. ఆర్. మహిళా కళాశాల).

విచిత్ర వేషధారణ

ప్రథమ బహుమతి వరదాచారి (సిటీ కళాశాల). ద్వితీయ బహుమతి యం. చక్రధర్ (నిజాం కళాశాల), తృతీయ బహుమతి కుమారి సుబ్బలక్ష్మి (మహిళా కళాశాల), జట్టుబహుమతిఆర్. గోపాల్ (వి. వి. కళాశాల).

గేయ రచన పోటీలు

ప్రథమ బహుమతి పెండ్యాల వరరావు (వరంగల్ కళాశాల), ద్వితీయ బహుమతి టి. రామకృష్ణారెడ్డి (ఆర్ట్స్ కళాశాల), తృతీయ బహుమతి కుమారి వి.పి. రమాదేవి (ఉస్మానియా మహిళా కళాశాల).

చిత్రలేఖనం

ప్రథమ బహుమతి లక్ష్మణ్ రావు (మైనింగ్ కళాశాల), ద్వితీయ బహుమతి Ro. 7 (ఇంజనీరింగ్ కళాశాల).

మిగిలిన పోటీల ఫలితాలు తర్వాత ప్రకటింప బడగలవని తెలుస్తున్నది.

తుపాకి కాల్పుల అభ్యాసం

హైద్రాబాద్, డిసెంబర్ 16

భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు హైద్రాబాద్ జిల్లా మేడ్చల్ తాలుకాలోని షమీర్‌పేట ప్రాంతంలో 1959 డిసెంబర్ 23వ తేదీన ఉ. 8గంటల మొదలు సా. 4 గంటల వరకు గల మధ్యకాలంలో తుపాకి కాల్పుల అభ్యాసం చేస్తుంది. ఆ రోజున గండి నరసంపల్లి గ్రామాన్ని ఖాళీ చేయవలెను. ఈ ప్రమాద ప్రాంతంలోని ఆ పరిసర గ్రామాలకు సంబంధించిన బావులవద్ద మనుష్యులు, పశువులు ఉండకుండా చేయబడుతుంది. కాల్పులు జరిగే సమయంలో మనుష్యులు కానీ, పశువులుకానీ ప్రమాద ప్రాంతంలోనికి ప్రవేశించకూడదు. ఒకవేళ ఏదైనా నష్టం సంభవిస్తే నష్టం కలిగిన తేదీ లగాయతు ఒక వారం రోజుల లోపుగా క్లెయిములను దాఖలు చేయవలెను. అట్టి దరఖాస్తులను సైనిక దళాలవెంటవుండే డిప్యూటీ తహశీల్దారుకు దాఖలు చేయవలెను. ఆ ప్రకారం చేయనట్లయితే సంభవించెడి నష్టములకు తనదే బాధ్యత అయినట్లు ప్రభుత్వం గుర్తించదు.

ప్రమాద ప్రాంతం సరిహద్దులో దిగువ పేర్కొన్న గ్రామాలువున్నాయి: 1 మైకారం. 2. ధర్మారం. 3 తిమ్మాయ్‌పాలెం. 4. యాదగిరిపల్లె. 5. కీసర 6 అంకిరెడ్డిపల్లి. 7. కేశవాపూర్ 8. యాకుత్‌పూర్. 9. ఉస్మాన్‌గిరి 10. అద్రసపల్లె 11. పోన్నాల్ 12. బొమ్మగుర్పేట 13 ఉప్పర్‌పల్లి 14. అంతపల్లె. 15. తూముకుంట.

పటేల్ వర్ధంతి

బొంబాయి, డిసెంబర్ 15

సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి ఉత్సవసందర్భంగా నేడు బొంబాయిలో ఒక సభ జరిగినది.

ముఖ్యమంత్రి శ్రీ ఛవాన్ కూడా సభలో ప్రసంగించారు.

దేశభాషలకు సంస్కృతమే మూలం

విశ్వేశ్వర సంస్కృత కళాశాల వార్షికోత్సవాలు

వరంగల్, డిసెంబర్ 14

వివిధ కళాశాలలు, విద్యాసంస్థలలో కాకతీయులనాటి విజ్ఞాన విభవాన్ని వరంగల్ పట్టణం పునరుద్ధరించుకుంటున్నదని రాష్ట్ర విద్యామంత్రి పట్టాభిరామారావుగారు శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల ఎనిమిదవ వార్షిక మహాసభలకు అధ్యక్షతవహిస్తూ అన్నారు. విశ్వేశ్వర దేవాలయంలో గత ఆదివారం జరిగిన ఈ సభలను శాసన పరిషత్తు అధ్యక్షులు శ్రీ పద్మభూషణ మాడపాటి హనుమంతరావు ప్రారంభించారు శాసనసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు కూడా సభలో ప్రసంగించారు.

నాయకులకు స్వాగతమిచ్చిన తర్వాత సంస్కృత కళాశాల పాలక సంఘాధ్యక్షులు శ్రీ మాదిరాజు రామరామకోటేశ్వరరావుస్వాగతవాక్యాలు పలికారు. సుశీలా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి రమణమ్మ వందేమాతరం గేయం పాడారు.

సంస్కృత కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ముదిగొండ వీరేశలింగశాస్త్రి వార్షిక నివేదిక చదివారు. విద్యా మంత్రి తమ ఉపన్యాసంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత సంస్కృత భాషా వ్యాప్తికి ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. విద్యా మంత్రిగా తాను ఎంతో చేయవలసినది ఉన్నదని ఎంత చేసినా తరగటం లేదని ఆయన అన్నారు.

తెలుగు భాష అనేక విధాలుగా అభివృద్ధి పొందవలసిన అవసరం ఉందంటూ, తెలంగాణా ప్రాంతంలో ఉర్దూ, ఆంధ్ర ప్రాంతంలో ఇంగ్లీషు అధికార భాషలుగా ఉన్నందున ఆయా భాషల పదజాలం తెలుగులో ఇమిడిపోతుందన్నారు.

అన్ని భాషలకు సంస్కృతం మాతృకవంటిది కాబట్టి సంస్కృత భాష ప్రమేయం లేకుండా తెలుగు భాష అభివృద్ధి చెందలేదని, అందు వల్ల అందరూ సంస్కృత భాషాభ్యసనం చేయటం మంచిదని అన్నారు. అయితే సంస్కృత భాషాభ్యసనం ఐచ్ఛికంగా జరుగవలసిందే కాని ప్రభుత్వం బలవంతంగా విద్యార్థులపై ఒత్తిడి పెడన్నారు.

సంస్కృతాంధ్ర ఆయుర్వేద కళాశాలలను స్థాపించి పోషిస్తున్న కీ. శే. ఆకారపు నర్సింగంగారి ఔదార్యతను ఆయన ప్రశంసించారు. ఆయన విరాళంగా ఇచ్చిన స్థలంలో బాలికల బహుళార్థసాధకోన్నత పాఠశాలను స్థాపించటం జరుగుతుందనీ అందుకోసం వరంగల్ ప్రజలు చూపుతున్న శ్రద్ధను విద్యామంత్రి ప్రశంసించారు.

ప్రభుత్వం ఇప్పుడే కళాశాలకు ఇస్తున్న గ్రాంటును పెంచాలన్న అంశాన్ని ప్రస్తావించి అన్ని విధాల ప్రోత్సాహాలు ప్రజలనుండి లభ్యమవుతున్నప్పుడు కూడా ప్రభుత్వం గ్రాంటు పెంచాల్సిన అవసరం ఉందని పాలక వర్గం భావిస్తే ప్రభుత్వం గ్రాంటును పెంచగలదని విద్యామంత్రి అన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు తమ ప్రసంగంలో రాష్ట్రావతరణకు పూర్వం, తర్వాత ఆంధ్రులు సాధించిన అభ్యుదయాన్ని ప్రస్తావించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని అందుకు మూలమైన సంస్కృతమును నేర్చుకోవాలని అన్నారు. విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల స్థాపకుల కృషిని ఆయన ప్రశంసించారు.

వివిధ భాషల్లో ఇమిడివున్న నవీన విజ్ఞానాన్ని తెలుగులోనికి తేవలసివున్నదని అంటూ ప్రాంతీయ భాషల అభివృద్ధికి అందువల్ల దోహదం కల్గుతుందన్నారు. పదివేల సంవత్సరాల నుండి వస్తున్న సంస్కృత భాషే ప్రధాన భాష అయినప్పటికి అది ప్రజల భాషగా మనజాలలేదని అయిననూ అది సర్వ భాషలకు మూలమనీ అన్నారు.

భారతీయుల ఆధ్యాత్మిక విజ్ఞానమంతా సంస్కృతంలో ఇమిడి ఉందని, అందు వల్లనే భౌతిక విజ్ఞానం పట్ల ఎక్కువ శ్రద్ధచూపే రష్యా, అమెరికాలకన్న మన దేశం ఆధ్యాత్మిక సంపదకల్గి వుందని అన్నారు.

ప్రాచ్య దేశాల్లో సన్నిహితత్వం కలదైనా మంచి పొరుగుదేశం అనుకున్నాము కాని, కమ్యూనిస్టులు ఎవ్వరికీ స్నేహితులు కారని తేలిపోయిందని కాళేశ్వరరావుగారు అన్నారు

జనగణమనతో సభ సమాప్తమైనది.

వార్షికోత్సవం

హైద్రాబాద్, డిసెంబర్ 14

ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఆఫీసు రిక్రియేషన్ క్లబ్బు ప్రథమ వార్షికోత్సవం వచ్చే ఫిబ్రవరి 14 వ తేదీన జరుగుతుంది. ఈ సందర్భంలో వైజ్ఞానిక ప్రదర్శనలు కూడా జరుగుతాయి.

ఆంధ్రలో నేడే ఎడుదల
అంజలీ పిక్చర్స్ వారు
శ్రీ శపథం
అంజలీదేవి, నాగయ్య, రాజసులోచన, శివగవేలు, సంధ్య, ఎం.ఎన్. రాజం, రామస్వామి, జావర్ సీతారాం, రమణారెడ్డి
దర్శకత్వం: రఘునాథ్ సంగీతం: పామర్తి
తదుపరి మార్పు
సాగర్ - హైదరాబాద్ మినర్వా - సికిందరాబాద్
[Trupix] - విజయా రిలీజ్ -

నేడే చూడండి! నేడే చూడండి!!
సాగర్ రాజేశ్వర్ మార్కండేయ
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
కృష్ణకుమారి, రమణమూర్తి, చలం, ఖిల్లిలినేని నటించిన
విఠల్ ప్రొడక్షన్స్ వారి
పెళ్లిమీద పెళ్లి
నిర్మాత దర్శకుడు బి. విఠల ఆచార్య
సంగీతం రాజన్-నాగేంద్ర. రచన: జి. కృష్ణమూర్తి
ఆటల సమయాలు: 6-00, 9-30 —ఈస్ట్ ఇండియా రిలీజ్

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను
సంరక్షించుకొనడానికి
చార్ మినార్
ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి
చూడటానికి ఇంపుగా ఉండటం, చౌకధరలకు దొరకటం, ఎటువంటి ఇంటికైనా అనుపుగా ఉండటం చార్ మినార్ ఆస్‌బెస్టోస్ ప్రొడక్టుల ప్రత్యేకతలు
మీ అవసరాలన్నింటికీ చార్ మినార్ సిక్సెస్, దక్కన్ ప్లాట్‌షీట్లు, పైపులు తదితర ఎక్సెసరీలను కోరి లాభం పొందండి
మీకు సమీపంలో ఉన్న డీలరులను కలుసుకోండి లేదా, సచిత్ర కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి
హైదరాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంటు ప్రొడక్ట్సు లిమిటెడ్
సనత్‌నగర్, హైదరాబాద్—16.



కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ

కేంద్రం పెట్టుబడులు పెట్టదట

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

కొత్తగూడెంలో స్థాపించే ఎరువుల ఫ్యాక్టరీలో కేంద్రం పెట్టుబడి పెట్టదని వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ నరేష్ చంద్ర నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ టి.వి. విఠల్‌రావు ప్రశ్నకు సమాధాన మిస్తున్న ఉపమంత్రి ఆ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం స్థాపిస్తున్నదనీ, దానికి సంబంధించిన తొలి కార్యక్రమం అంతా పూర్తి అయిందనీ, రెండవ ప్రణాళికలోనే దాని నిర్మాణాన్ని ప్రారంభించి, మూడవ ప్రణాళికలో పూర్తి చేయటం జరుగుతుందని కేంద్రానికి రాష్ట్రం తెలిపినదని ఆయన అన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి విదేశమారక ద్రవ్యంతో పాటు అవసరమైన సహాయాన్నంతా కేంద్రం అందజేయగలదని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

దేశంలో కుష్టు వ్యాధి నివారణకు కృషి

డాక్టర్ కె. ఆర్. ఛటర్జీ వివరణ

బొంబాయి, డిసెంబర్ 15

దేశంలో కుష్టు రోగులకు చికిత్స, విద్యా బోధన మొదలైన విషయాలలో కుష్టు వ్యాధి నివుణుల సంఘం చేసిన సూచనలను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా వరకు ఆమోదించాయని ఆ సంఘం సమావేశంలో గౌరవ కార్యదర్శి శ్రీ కె. ఆర్. ఛటర్జీ నేడు అన్నారు. వైద్య కళాశాలలో పాఠ్య ప్రణాళికలో కుష్టు వ్యాధి విషయాన్ని చేర్చాలని చేసిన తమ సూచనను చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని కూడా ఆయన అన్నారు.

కుష్టు వ్యాధికి గురైన పిల్లలకు ప్రత్యేక గృహాలు ఏర్పాటు చెయ్యాలని తాము వివిధ ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు సూచించామని ఆయన అన్నారు.

ప్రకటన

1959 సం॥ డిశంబరు 18 వ తే॥ ఉదయం 10 గంటలకు సిటీ పోలీసు హెడ్ క్వార్టరు, పేట్లబురుజు హైదరాబాదు దగ్గర వేయబడు జహిరంగ వేలములో ఈ క్రింద చూపబడిన వస్తువులు, అనగా కొంత కాలము వాడు కొనబడిన వస్తువులు వేలము వేయబడును గాన వాటిని కొనుటకు యిష్టపడువుండిన వారు కొనవచ్చునని యిందు మూలముగా తెలియ పర్చడమైనది.

(1) కమీజులు (2) నిక్కర్లు (3) వర్షపుకోట్లు (4) డేరాలు (5) చిన్న డేరాలు (రనిటీసు) (6) చెక్క కుర్చీలు, మరియు తొక్కుడు బండ్లకు పనికి వచ్చు సామానులు.

యిట్లు
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు

'ఎవరికి వారే యమునాతీరే' అంటూ తలకొక వ్యసనంతో అలవాలమై యున్న సంసారంలో అడుగుపెట్టి అష్టకష్టాలుపడి అందరినీ ఒక దారికితెచ్చి కుటుంబాన్ని నిలబెట్టిన ఇల్లాలే 'పెద్దకోడలు'

నల్లపరెడ్డి బ్రదర్స్ వారి

పెద్దకోడలు

ఎస్. వి. రంగారావు, సూర్యకళ, పండరీబాయి, రీటా, మైనావతి, బాలాజీ, టి. ఆర్. రామచంద్రన్

దర్శకుడు: యోగానంద్

తదుపరి మార్పు

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్

(Trupix) — సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్ —

రేపే మ్యాటినీతో విడుదల!

"తెనాలి రామకృష్ణ" చిత్రనిర్మాతలు సమర్పించు మరొక ఉత్తమ చిత్రం

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి

మహిషాసుర మర్ధని

దర్శకుడు: బి. ఎస్. రంగా

జానకి, సంధ్య, సూర్యకళ, కుచలకుమారి, రాజసులు, నాగయ్య, రాజ్‌కుమార్, ఉదయకుమార్.

దిల్‌షాద్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్ తర్వాత చిత్రం రామా వరంగల్

అటల సమయాలు: 2-30, 6-00, 9-45.

[Nima] — నవయుగ రిలీజ్ —

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ప్రయివేట్ వడ్డీ వ్యాపారం

నిషేధించే ఆలోచన లేదని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైద్రాబాద్, డిసెంబర్ 16

ప్రయివేటు వ్యక్తుల వడ్డీ వ్యాపారాన్ని నిషేధించే ప్రతిపాదన ఏమీ ప్రభుత్వ ఆలోచనలో లేదని శ్రీ లక్ష్మణదాస్ ప్రశ్నకు జవాబుగా వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డిగారు చెప్పారు.

కాని ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తించేట్లుగా ప్రయివేట్ వడ్డీ వ్యాపారానికి అదుపులోనికి తెచ్చి, ఆ వ్యాపారస్థులకు లైసెన్స్‌ల పద్ధతి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వారు అన్నారు

విద్యార్థుల అరాచకం

విద్యార్థుల అరాచకము, క్రమశిక్షణారాహిత్యం ప్రబలంగా ఉన్న విద్యా సంస్థలకు ప్రభుత్వం గ్రాంట్లు యివ్వకుండా నిలిపివేయదలచినట్లు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి జవాబు చెప్పారు.

గత సంవత్సరం జనవరి 15 నుండి అక్టోబర్ 25వరకు రాష్ట్రం మొత్తంలో 50 విద్యా సంస్థలకు సంబంధించిన వివిధ రకాలైన క్రమశిక్షణారాహిత్య చర్యలను తెలియజేసే పట్టికను మంత్రి శాసన సభకు సమర్పించారు.

విద్యార్థులు తమ సమస్యల విషయంలో రాజకీయ నాయకుల దగ్గరికి సహాయానికై వెళ్ళడాన్ని నిషేధిస్తూ వుత్తరువులు జారీ చేసినట్లు గూడా విద్యామంత్రిగారు తెల్పారు. 1959 ఏప్రిల్ 1వ తేదీ, 4వ తేదీలలో యీ సందర్భమై యిచ్చిన ప్రభుత్వ ఆదేశాలు, పత్రికా ప్రకటనలను సభవారికి సమర్పించారు.

ధాన్యం బ్యాంకులు

నాగర్‌కర్నూలు తాలూకాలో 58 ధాన్యం బ్యాంకులు ఉన్నాయని సహకార మంత్రి చెప్పారు, అతే వాటి లెక్కలు గత పది సంవత్సరాలుగా ఆడిట్ జరగలేదన్నమాట అసత్యమని వారన్నారు

భూముల అభివృద్ధి

రైతులకు పరపతి మూసీ ప్రాజెక్టు కింద అభివృద్ధి కావలసిన భూములు 10 వేల యకరాలకు, మూడేళ్లలో ఏటా పది వేల యకరాలకు, 25 లక్షల రూపాయలు అప్పుగా యిచ్చే స్కీము ఇంకా పరిశీలనలో ఉన్నట్లు సహకార మంత్రి అన్నారు. ఈ రుణాన్ని భూమి తనఖా బ్యాంకుల ద్వారా లభింపజేస్తారన్నారు.

మేరు ధనం ప్రాతిపదికగా గాక, రైతుల నిజమైన ఆర్థికావసరాల దృష్ట్యా వారికి అప్పుపెట్టి, వారి అభివృద్ధికి తోడ్పడేందుకు దేశం అంతటా 200 బ్లాకులలో ఒక పథకాన్ని ప్రయోగాత్మకంగా కేంద్ర ప్రభుత్వం అమలు జరుపనున్నదంటూ, 20 బ్లాకు సమితులలో ఒక్కొక్క దానిలో పదేసి గ్రామాలలో యీ పథకాన్ని అమలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ మెహదీనవాజ్ జంగ్ చెప్పారు.

రెవెన్యూ బోర్డు

రెవెన్యూ బోర్డు, జిల్లాలలో రెవెన్యూ డివిజన్ ఆఫీసులకు సంబంధించిన పొదుపు సంఘం వారు కొన్ని సూచనలు చేశారనీ, ఆ సూచనలన్నీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయనీ రెవెన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి నేడు అసెంబ్లీలో తెల్పారు.

ప్రజా క్షేమం దృష్ట్యా ఆ సూచనలు ఇప్పుడు బయటపెట్టడానికి వీలులేదని వారన్నారు.

మందుల ఫ్యాక్టరీ

మందుల ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించి నిర్ణయించేందుకు ప్లానింగ్ కమీషన్ సభ్యత్వంగా పౌరశార్యదర్శి ఇటీవల హైద్రాబాద్ వచ్చినపుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయనకు భోగట్టా అందాయివ్వబడిందని ముఖ్యమంత్రికి బదులు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

బోధన్‌లో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వం తుది నిర్ణయం యింకా అందలేదని వేరొక ప్రశ్నకు జవాబు చెప్పారు.

మున్సిపల్ ధనాపహరణ

నారాయణంపేట మున్సిపల్ కమిటీ అకౌంటెంట్ (1957 నుండి 1959) రెండు సంవత్సరాలలో రూ 219-67లు దిగమ్రింగాడనీ, అందువల్ల అతన్ని సస్పెండు చేసి, రెండు సంవత్సరాలపాటు ఇంక్రిమెంట్లు, గ్రేడు నిలిపివేయబడినట్లు శ్రీ బాగారెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

అబ్కారీ బకాయి వసూళ్ళకు వేలాలు

అబ్కారీ బకాయిలు వసూలు చేసే సందర్భంగా నల్లగొండ జిల్లాలో రంగాచారి, రాములు అనేవారి ఆస్తులు జప్తు చేసి, వేలం వేసినట్లు, ఇదేవిధంగా 1958-59 లో 14 మంది ఆస్తులు జప్తుచేసి వేలం వేసినట్లు మంత్రి సంజీవయ్యగారు తెల్పారు. ఆస్తులు జప్తుచేయబడిన వారి పేర్లు:

శ్రీయుతులు సి. ఇంగయ్య, యం రామయ్య, యం. రామస్వామి, ఏయర్ర పాపయ్య, పి. బాలయ్య, సి పెద్దయ్య, యం. బుచ్చయ్య, డి, నరసింహా, బి. మల్లయ్య, డి. యన్ సత్తయ్య, మరగోని రామస్వామి, జి భిక్షోజి, కె. వెంకయ్య, సి. రోశయ్య గారలు.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనపై దర్యాప్తు

ట్రిబ్యునల్ నియామకం బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

హైద్రాబాద్, డిసెంబర్ 16

ప్రభుత్వ ఉద్యోగుల దుష్ప్రవర్తనకు సంబంధించిన ఫిర్యాదులను విచారించేందుకు ట్రిబ్యూనల్ ను నియమిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నిన్న చర్చకు వచ్చినది బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఇద్దరు స్వతంత్ర సభ్యులు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనకు సంబంధించిన కొన్ని నిబంధనలను తొలగించ వలసిందిగా సూచన చేశారు. వారి సూచనను ముఖ్యమంత్రి తిరస్కరించారు. "ఏ ప్రభుత్వము నిబ్బందిలో అవిధేయత, క్రమశిక్షణారాహిత్యములు ప్రబలుటను సహింపజాలదనీ ట్రిబ్యూనల్స్ ప్రభుత్వానికి సలహాలిస్తూ ప్రభుత్వ కార్యభారమును తగ్గించేందుకనీ, కాబట్టి వాటికి శిక్షించే అధికారం ఉండదనీ ముఖ్యమంత్రి అన్నారు మొత్తంమీద 99 శాతం సందర్భాలలో ట్రిబ్యూనల్ తీర్పులను ప్రభుత్వం ఆమోదిస్తూనే ఉన్నదనీ, ట్రిబ్యూనల్ వారు శిక్షార్హులుగా నిర్ణయించిన ఉద్యోగులకు ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టలేదనీ వారన్నారు స్థానిక సంస్థల ఉద్యోగులు ప్రభుత్వ నిబ్బంది కాదు గాబట్టి, వారి విషయంలో ప్రభుత్వం జోక్యం పెట్టుకోజాలదనీ అన్నారు. అనంతరం బిల్లు ప్యాసైనది.

తర్వాత ఆంధ్ర ఇనాముల బిల్లు, రిజిస్ట్రేషన్ బిల్లు, భవనాల స్వాధీనం బిల్లు, స్థిరాస్తుల ధరల అదుపు బిల్లులనుగూడా కౌన్సిల్ ఆమోదించింది.

ట్రిబ్యునల్ సభ్యులుగా పిల్లలు గలవారిని నియమించాలని సూచన

హైద్రాబాద్, డిసెంబర్ 15

క్రమశిక్షణ చర్యల ట్రిబ్యునల్ నియామకం సందర్భంలో ప్రతిపాదింపబడిన ఒక బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ, పిల్లలు గలవారినే ట్రిబ్యునల్ సభ్యులుగా నియమించాలని నేడు అసెంబ్లీలో ఒక స్వతంత్ర సభ్యుడు సూచించారు.

కనీసం బ్రహ్మచారులు సభ్యులుగా నియమింపబడకుండా చూడాలని మరో స్వతంత్ర సభ్యుడు సూచించారు. ఈ సూచనలను స్వతంత్ర పార్టీ సభ్యుడు వ్యతిరేకించి, అవినీతి పరులైన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చర్చకు సమాధానమిస్తూ ఇటువంటి తప్పుడు సానుభూతి వల్లనే దేశానికి కీడు కలుగుతున్నదని అన్నారు.

పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

శుక్రవారంనాడు పారిస్‌కు బ్రిటిష్ ప్రధాని ప్రయాణం

పారిస్, డిసెంబర్ 15

ఈ నెల 18 వ తేదీన ఇచ్చట ప్రారంభం కానున్న పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ 17 వ తేదీన రాగలరని తెలుస్తున్నది. ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ భవనంలో ఈ చర్చలు సాగగలవని, వచ్చే ఆదివారం చర్చలు ఫ్రాన్స్ అధ్యక్షుని గ్రామీణ భవనంలో సాగగలవనీ తెలుస్తున్నది.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ ఆం.ప్ర.
ఫోన్: నెం. 4255

బుధవారం, 16-12-59

సన్న బియ్యము	75-0-0	68-0-0
కొ॥ ,,	63-0-0	65-0-0
దొడ్డుబియ్యము	65-0-0	56-0-0
అక్కుల్లు బి॥	56-8-0	57-0-0
19నెం. బియ్యము	58-0-0	61-4-0
తెల్ల జొన్నలు	50-4-0	52-8-0
చట్టి ,,	39-0-0	42-0-0
పచ్చ ,,	39-0-0	40-6-0
పసుపు	109-0-0	117-0-0
కందులు	50-0-0	55-0-0
మినుములు	46-0-0	52-0-0
శనగలు	41-0-0	42-8-0
ఉలవలు	81-0-0	82-0-0
తెల్లము	48-8-0	56-0-0
మిర్చి	220-0-0	290-0-0
చింతపండు	190-0-0	228-0-0
ఉల్లిగడ్డ	28-0-0	30-0-0
గోధుమలు	88-0-0	90-0-0
మక్క గోధుమలు	81-0-0	82-0-0
కుసుమలు	54-0-0	55-0-0
నువ్వులు	95-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	64-0-0	64-8-0
ఇలాతిపలుకు పె॥	88-0-0	89-0-0
పత్తిగింజలు	36-0-0	41-0-0
నూనె	16-12-0	16-13-0
కందిపప్పు పె॥	80-0-0	81-0-0
కందిపప్పు చి॥	60-0-0	70-0-0
మినప పప్పు	68-8-0	71-8-0
పెసర పప్పు	69-0-0	71-8-0
శనగ పప్పు	46-0-0	49-0-0
పిరిశనగ పప్పు	75-0-0	76-0-0
లంక పప్పు	46-0-0	50-0-0
ధనియాలు	112-8-0	127-8-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైద్రాబాద్—డ.

తేజాపు బంగారం	128-50
కిసాన్ మార్క్ బిళ్లలు	128-75
వెండి తు॥ 100 కి	207-00
వెండి తు॥ 1 కి	2-09
సవరన్	8-50

లోక్‌సభలో గలభా

(1 వ పేజీ తరువాయి)

మాట" అని అనేక ప్రతిపక్ష సభ్యులు ఏకేసారి అన్నారు.

అప్పుడు ప్రధాని కోపంతో ఇలా అన్నారు: "సభలో ఏ వర్గానికి చెందిన వారైనా పాయింట్ ఆఫ్ ఆర్డర్ లపరంగా మీ నిర్ణయాలని అధిక్షేపిస్తే వారోజుకు రోజంతా వారిని సభ నుంచి బహిష్కరించండి."

ప్రధాని అన్న ఈ మాటల పట్ల కాంగ్రెస్ సభ్యులు హర్షం ప్రకటించారు. అదే సమయంలో సభ్యులను బహిష్కరించమని స్పీకర్‌ను కోరే అధికారం ఆయనకు ఎక్కడిది అని కమ్యూనిస్టులు ప్రశ్నించారు. దానితో కాంగ్రెస్, కమ్యూనిస్టు సభ్యులు ఒకరి నొకరు వెక్కిరించు కోవటం, అరవటం ప్రారంభమైంది రెండు నిమిషాల వరకు సభా కార్యక్రమం స్తంభించి పోయింది. మూడో ఉమ్మడిగా సభ్యులను బహిష్కరించాలని ప్రధాని సలహా ఇవ్వటం ఆశ్చర్యకరంగా ఉన్నదని అరుపుల మధ్య కమ్యూనిస్టు నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రకటించారు ప్రధాని గురించి శ్రీ ముఖర్జీ అన్న మాటలను కొన్నిటిని తర్వాత స్పీకర్ రికార్డులలో నుంచి తొలగించారు.

పెన్షన్లు, గ్రాంటుల విషయంలో సమగ్ర శాసనం

కేంద్రం చెయ్యాలని అసెంబ్లీ తీర్మానం

హైద్రాబాద్, డిసెంబర్ 16

పెన్షన్లు, గ్రాంట్లకు సంబంధించిన ప్రస్తుత చట్టాన్ని క్రోడీకరించి సవరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ నేడు ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 69 మంది, వ్యతిరేకంగా 15 మంది వోటు చేశారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ 1871 వ సంవత్సరపు పెన్షన్ల చట్టం దేశాని కంతకూ ఉద్దేశించ బడినదనీ, కాని ఈ మధ్య వచ్చిన రాజ్యాంగం మార్పుల వల్ల ఈ చట్టం పూర్వపు 'బి' తరగతి రాష్ట్రాలకు వర్తించ కుండా పోయిందనీ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరించారు. దేశాని కంతకూ వర్తించే మరో పెన్షన్ల చట్టాన్ని ప్రస్తుత చట్టం స్థానంలో అమలు చెయ్యాలని కేంద్రం ఉద్దేశించిందనీ, పెన్షన్లు రాష్ట్రాలకు సంబంధించిన విషయం కనుక ఈ సందర్భంలో తగు తీర్మానాలను చెయ్యవలసిందని కేంద్రం రాష్ట్ర అసెంబ్లీలను కోరిందనీ ఆర్థిక మంత్రి అన్నారు.

తీర్మానాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వ్యతిరేకిస్తూ పెన్షన్లు రాష్ట్రానికి సంబంధించిన విషయమనీ, ఈ విషయంలో రాష్ట్ర శాసన సభ తగు చట్టాన్ని చెయ్య వచ్చనీ అన్నారు. ఈ విషయంపై కేంద్రాన్ని శాసనం చెయ్యమని కోరడం రాష్ట్రాధికారాలను స్వాధీనం చెయ్యడం కాగలదనీ, ప్రజాభిమానం పొందిన ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పద్ధతికి ఈ చర్య వ్యతిరేకమనీ ఆయన అన్నారు.

శ్రీ యమ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ తీర్మానం వల్ల రాష్ట్రం తన అధికారాన్ని పరిత్యజించినట్లు కాగలదని అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షన్లు రాష్ట్ర విషయం కనుక కేంద్రాన్ని ఈ విషయంలో శాసనం చెయ్యమని కోరడంలో అర్థం లేదనీ, రాష్ట్రంలో ఉన్న జీతాల స్కేళ్లు, ఉద్యోగ పరిస్థితులు మొదలగు వాని దృష్ట్యా ఈ చట్టాన్ని చేయవలసి ఉంటుందనీ అన్నారు.

చర్చకు శ్రీ బ్రహ్మానంద రెడ్డి సమాధాన మిస్తూ మద్రాస్ శాసన సభ ఇటువంటి తీర్మానాన్నే చేసిందనీ, దేశానికి అంతకీ వర్తించే సమగ్ర శాసనానికి వీలు కలిగించడమే ఈ తీర్మాన లక్ష్యమనీ, రాష్ట్రాల హక్కులను వదులుకొనే ప్రసక్తి లేదనీ అన్నారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

వచ్చే సంవత్సరం మే నెల 9 వ తేదీ నుంచి జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో ప్రధాని నెహ్రూ పాల్గొనటం సంభవమని లోక్ సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు ప్రకటించారు

నగరంలో నేడు

దశమ ఆంధ్రాభ్యుదయ ఉత్సవాలు నిజాం కళాశాల ఆవరణంలో సాయంత్రం 5-30 లకు ప్రారంభ మౌతాయి. ఈ ప్రారంభోత్సవ సభకు సినీ డైరెక్టర్ శ్రీ బి యన్. రెడ్డి అధ్యక్షత వహిస్తారు మంత్రి శ్రీ సంజీయ్య సభను ప్రారంభిస్తారు శ్రీ పి. వి. నరసింహారావు ఉపన్యసిస్తారు.

4 వ దిగ్విజయ సంయుక్త వారం!

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళ విజయం

గిరిజ, సుహాసిని, బి.ఎమ్.వ్యాస్, పాల్‌శర్మ(హనుమాన్‌గా)

దర్శకుడు:- బాబూభాయ్‌మిస్త్రీ సంగీతం:- విజయభాస్కర్

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్ లక్ష్మి వరంగల్

అటల సమయాలు: 6-30, 9-30

[Nima] — చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —

శుక్రవారం 18-12-59 న మధ్యాహ్నం 3-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

ఈ చిత్రంలో నున్న పాటలు, హాస్యం మీకు అత్యంత వినోదాన్నిస్తాయి.

వై. టి. యు. బారియా ఫిల్మ్స్ వారి

ఓ తెరా క్యా కహనా



నటీనటులు: చిత్ర, మహమూద్, భగవాన్, జాలెన్, మ్యూజు, షేక్

దర్శకత్వం కె. పర్వేజ్ పాటలు పాసుత్ జైపురి సంగీతం కల్యాణ్‌జీ ఏర్‌జీ

రాయల్ హైద్రాబాద్ కృష్ణా హైద్రాబాద్

[Trupix] — మహేశ్వరీ పిక్చర్స్ విడుదల —

నేడు మధ్యాహ్నం 3-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

ఆకురాలు కాలం వస్తే వసంత ఋతువు రావటంలో ఉన్నట్లే! ... ప్రస్తుత కాలపు యువతీ యువకుల ఆశయాలు, ఆలోచనలు, వారి ప్రయత్నాలు, విపత్తులు, వారి కలలు, విజయాలు ఏ విధంగా ఉంటాయో ఈ చిత్రంలో చూడండి...

ఆల్ ఇండియా పిక్చర్స్ వారి

జవానీకి హవా

★ తారాగణం ★

వైజయంతిమాల
ప్రదీప్‌కుమార్
పూర్ణిమ
పెంటన్
రాజ్ మెహరా
అన్వర్ హుసేన్
షమ్మి
జానీ వాకర్

దర్శకత్వం ఎస్. సాదిక్

★

సంగీతం రవి

★

పాటలు రాజేంద్రకృష్ణ

అశోక్ - హైదరాబాద్ మనోహర్ - సికిందరాబాద్

అటల సమయాలు: 3-30, 6-30, 9-30

- Trupix - — విజయ రిలీజ్ —